ప్రజాశక్తి

శనివారం 15 ఫిబ్రవరి 2025

5

పార్వతీపురం మన్యం





ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్‌ను ఆయన బంగ్లాలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎపిఎంఎస్ ఐడిసి సూపరింటెండెంట్ ఇంజినీర్ విజయభాస్కర్ -ప్రజాశక్తి - పార్వతీపురం

తాగునీటి కష్టాలు తీరేనా?

- ఈ ఏడాదైనా ముందస్తు చర్యలు చేపట్టేనా?
- ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాని సమస్య

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

గడిచిన దశాబ్ద కాలంగా పార్వతీపురం పట్టణానికి తాగునీటి సమస్య పట్టిపీడిస్తోంది. ప్రతి ఐదు ఏళ్లకు ఒకసారి ప్రభుత్వాలు మారినా ప్రజలకు తాగునీటి కష్టాలు మాత్రం తీరడంలేదు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కనీసం రానున్న వేసవికైనా పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాకు అటు ప్రజా ప్రతినిధులు గానీ, ఇటు మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తారో లేదో అనే అనుమానాలు పట్టణ ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన ఐదు రిజర్వాయర్లు ఉన్నాయి. సుమారు 60 వేలు దాటి జనాభా ఉన్న పట్టణ ప్రజలకు ప్రతిరోజు 8.5 ఎంఎల్‌డి నీరు అవసరం. అయితే మూడు, నాలుగు రోజులకు ఒకసారి 3.5 ఎంఎల్‌డి తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో ప్రధాన పైపులైన్లులేని కాలనీలకు రోజు తప్పించి రోజు ట్యాంకర్ల ద్వారా అరకొరగా తాగునీరు సరఫరా చేస్తున్నారు. పట్టణ విస్తరణతో పాటు జనాభా పెరుగుతున్నా మున్సిపల్ యంత్రాంగం 15 ఏళ్లుగా పట్టణ ప్రజలకు సరిపడా తాగునీరు సరఫరా చేయడంలేదు. అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు రూ.62 కోట్లుతో ఎఐఐబి బ్యాంకు ద్వారా పూర్తిస్థాయిలో పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అదే ప్రాజెక్టును రూ.63 కోట్లతో తీసుకువచ్చినప్పటికీ ఆ పనులు ప్రారంభించినా సంబంధిత కాంట్రాక్టరుకు బిల్లు చెల్లించకపోవడంతో ఆ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. టిడిపి, వైసిపి ప్రభుత్వాల్లో ప్రతిపాదించిన పనులు పదేళ్ల గడిచినా ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు. దీంతో పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా కోసం మున్సిపల్ యంత్రాంగం ప్రతి ఏటా లక్షలాది రూపాయలు నిధులను ఖర్చు పెడుతున్నా నీటి కష్టాలు తప్పడం లేదు. ఆయా సమయాల్లో తాత్కాలిక చర్యలు చేసి సరిపెట్టుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది వేసవిలోనైనా పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు ముందస్తు ప్రణాళికలను మున్సిపల్ అధికారులు సిద్ధం చేసి తాగునీరు సరఫరా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పడుతున్న మహిళలు

జీడి పంటతో రెట్టింపు ఆదాయం

- ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి
- మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - కురుపాం

జీడి పంటను సాగుచేసేందుకు జిల్లా అనుకూలమని, ఈ పంటతో రైతులకు రెట్టింపు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. పల్లె నిద్రలో భాగంగా కురుపాంలో రాత్రిబస చేసిన కలెక్టర్ గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. కురుపాంతో పాటు నేరేడువలస, మంతినవలస, మంత్రజోల, బియ్యాలవలస, దురిబిలి తదితర గ్రామాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పలు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ పండించే జీడికి మంచి డిమాండ్ ఉందని, కావున దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని రైతులను కోరారు. అవసరమైతే జీడీ మొక్క అంటు కట్టడంపై ప్రత్యేకంగా శిక్షణ ఇప్పిస్తామని, దళారుల మాటలు వినిమోసపోకుండా వన్ ధన్ వికాస కేంద్రాల ద్వారా విక్రయాలు చేపట్టి అధిక లాభాలు పొందాలని సూచించారు. నేరేడువలస గ్రామాన్ని సందర్శించి పిఎం జన్‌మన్ కింద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 29 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 14 మాత్రమే పనులు ప్రారంభం కావడం పట్ల ఆరాతీశారు. ఇళ్ల సామగ్రిపై వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన మిగిలిన ఇళ్లను త్వరితగతిన ప్రారంభించి పనులు పూర్తిచేయాలని, అలసత్వం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ముందుగా ఉపాధి హామీ కింద ఎన్ని పనులైన చేపట్టవచ్చుని, తద్వారా ప్రతి ఒక్కరికీ ఉపాధి లభిస్తుందన్నారు. అదే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడి టీచర్ పి.సుశీల పనితీరును ప్రసంశించి, దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఉల్లాస కార్యక్రమం కింద రాత్రి వేళల్లో వయోజనులు నేర్చుకున్న విద్యను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మంత్రజోలలో చిరుధాన్యాలతో బిస్కెట్లు తయారీ కేంద్రాన్ని సందర్శించారు. విడివికెలు మరింత వృద్ధిచెందాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మంతినవలస గ్రామంలో పిఎంఎవై గ్రామీణ్ పథకం కింద నిర్మాణాలు పూర్తిచేసుకున్న 9 గహాలను కలెక్టర్ సందర్శించి, లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. బియ్యాలవలస పంచాయితీ దురిబిలి గ్రామంలో యూత్ ఎంపవర్ మెంట్ సర్వీస్ సొసైటీ (యస్ సొసైటీ)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌ను సందర్శించి డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, స్టాఫ్ సెలక్షన్ కమీషన్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 42మంది ఆదివాసీ విద్యార్థులతో మాట్లాడి కలెక్టర్ పలు సూచనలు చేశారు. స్టడీ సర్కిల్ నిర్వహిస్తున్న ఎస్ సొసైటీ కార్యదర్శిని, పంచాయితీ సర్పంచ్, గ్రామ యువతను కలెక్టర్ అభినందించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద కురుపాంలో సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారు పొట్నూరు మధుసూదనరావు ఇంటిని సందర్శించి, ప్రతి ఒక్కరూ సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో తహశీల్దార్ రవణమ్మ, ఎంపిడిఒ జె.ఉమామహేశ్వరి, హౌసింగ్ ఎఇ అచ్చమ్మ, ఎపిఒ బావాజి, ఎస్ఐ నారాయణరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవానీ, తదితరులు పాల్గొన్నారు.



నేరేడువలసలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



బియ్యాలవలసలో యువతకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

మాత, శిశు ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మాతా, శిశు ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించి, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు సూచించారు. ఆశా నోడల్ అధికారులకు శుక్రవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణులను మొదటి త్రైమాసికంలోపే నమోదు, ఆరోగ్య పరీక్షలు పూర్తిచేయాలన్నారు. గర్భిణీ నమోదు నుంచి ప్రసవానంతరం వరకు, అలాగే బిడ్డ జన్మించినప్పటి నుండి మాతాశిశు ఆరోగ్య కార్యక్రమాలు పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. గర్భిణీ నమోదు శాతం, టిడి టీకా రెండు డోసులు నెల వ్యవధిలో, ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు క్రమం తప్పకుండా, నిర్దేశించిన వ్యవధిలో గర్భిణీ ఆరోగ్య తనిఖీలు, బర్త్ ప్లానింగ్ పక్కగా నిర్వహించాలన్నారు. హైరిస్క్ సమస్యలున్న గర్భిణులను సకాలంలో గుర్తించి నిశితమైన పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాన్పు సమయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ రక్తహీనత సమస్య ఉండరాదని, ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం సరిగ్గా తీసుకునేలా చూడాలన్నారు. గిరిశిఖర, మారుమూల గ్రామాలకు చెందిన గర్భిణులను ముందస్తుగానే గర్భిణుల వసతి గృహాల్లో చేర్పించాలన్నారు. పిహెచ్‌సిల్లో సాధారణ ప్రసవాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బిడ్డకు గంటలోపే తల్లిపాలు తప్పనిసరి అని అన్నారు. వ్యాధినిరోధక టీకాలు షెడ్యూలు ప్రకారం వేయాలన్నారు. ఆరు నెలల నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు వారానికి రెండుమార్లు ఐరన్ సిరప్ వేయించాలన్నారు. మాతా, శిశు వైద్య సేవలన్నీ ఎప్పటికప్పుడు ఆర్సిహెచ్, హెచ్‌ఎమ్ఐఎస్ పోర్టల్స్‌లో నమోదు చేయాలని, అలాగే ఈ-ఆశ యాప్ లాగిన్ అయి వివరాలు ఆశ కార్యకర్తలు నమోదు చేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అంగన్వాడీ, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషి చేయాలన్నారు. ఎన్సీడీ, స్కూల్ హెల్త్, లెప్రసీ, టిబి, ఫీవర్ సర్వేలు పారదర్శకంగా నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలను సకాలంలో గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఒ ఎం.నారాయణరావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ కెవిఎస్ పద్మావతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు టి.జగన్మోహన రావు, పిఎల్.రఘుకుమార్, ఎం.వినోద్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, డిపిహెచ్ఎన్ఒ ఉషారాణి, డిపిఒ లీలారాణి, డిఎస్ఒ శంకర్, డిసిఎం విజయలత తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించండి

మంత్రికి కొఠియా సరిహద్దు గ్రామాల గిరిజనులు వినతి

ప్రజాశక్తి - సాలూరురూరల్

ఆంధ్రా - ఒడిశా సరిహద్దు గ్రామాల వివాదం దశాబ్దాలుగా నడుస్తున్నా గత పదేళ్ల గా ఒడిశా అధికారులు, పోలీసులు నానా ఇబ్బందులు పెడుతున్నారని, తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారి నుంచి తమకు రక్షణ కల్పించాలని కొఠియా సరిహద్దు గ్రామాల గిరిజనులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారానికి శుక్రవారం వినతిని అందజేశారు. ఈ సందర్భంగా కొఠియా సరిహద్దు గ్రామాల ప్రజలు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఈ సరిహద్దు వివాదం ఉందని, గత పదేళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్న 21 గ్రామ ప్రజలను ఒడిశా అధికారులు భయభ్రాంతులకు గురిచేసి ఆంధ్రా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో మలేరియా విజృంభిస్తూ, వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులకు సేవలు చేయడానికి వైద్య సిబ్బంది వస్తే వారిని కూడా అడ్డుకోవడం, వారి వద్దనున్న మందులను లాక్కోవడం దారుణమన్నారు. ఇటీవల వాటర్ ట్యాంక్ నిర్మాణం నిమిత్తం పనులు జరుగుతున్న వస్తువులను, వాటిని తెచ్చిన వాహనాన్ని కూడా ఎత్తుకు పోయారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చేలా ఈ సమస్యను తొందరగా పరిష్కరించి గిరిజనులకు భయభ్రాంతులు లేకుండా చేయాలని కోరారు. వినతిని అందజేసిన వారిలో ఆదివాసీ గిరిజన సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు వంతల సుందర్రావు, గాసి, సన్నాం మలిగొండ, చరణ్, లాతూర్, బీసు, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి సమస్యలను వివరిస్తున్న గిరిజన సంఘం నాయకులు

గర్భిణుల్లో రక్తహీనత లేకుండా చేయాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

జిల్లాలోని గర్భిణుల్లో రక్తహీనత లేకుండా చర్యలు తీసుకునేందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఆదేశాలు చేసినట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనకదుర్గ తెలిపారు. శుక్రవారం ఆమె గుమ్మలక్ష్మీపురంలో పల్లెనిద్రలో భాగంగా స్థానిక ఎపి గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో రాత్రి బస చేసిన అనంతరం భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 1670 మంది రక్తహీనతతో బాధపడుతున్న గిరిజన గర్భిణీలను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో గుర్తించామని, వీరికి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు, అదనంగా అధిక పౌష్టికాహారంతో కూడిన న్యూట్రి కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ న్యూట్రి కిట్లలో ప్రకృతి వ్యవసాయంతో స్థానిక రస్తా కుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రంలో తయారు చేస్తున్న ఐదు రకాల పౌష్టికాహారాలను అందిస్తున్నామని అన్నారు. వీటిని మిల్లెట్స్‌తో తయారు చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత లేకుండా ఉండేందుకు ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో మరుగుదొడ్లు లేని అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులతో 469 మరుగుదొడ్లను నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని అన్నారు. అలాగే 512 అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి కోసం బావులను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. వీటిని ఈ నెలాఖరులోగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ యోజన పథకం కింద 11 అంగన్వాడీ కేంద్రాలకు నిధులు మంజూరయ్యాయని, వీటిని సీతంపేట, కురుపాం, పార్వతీపురం, సాలూరు ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపడతామని అన్నారు. అలాగే జిల్లాలో 4 ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం కింద 12 అంగన్వాడీ కేంద్రాలకు కూడా నిధులు మంజూరయ్యాయని, వీటిని త్వరలో నిర్మాణాలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే సిబ్బందిపై తక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం సమయానుకూలంగా విధులు నిర్వహించి చిన్నారులకు విద్యాభివృద్ధిని నేర్పించాలని ఆమె కోరారు. ఆమె వెంట భద్రగిరి ఇంచార్జి సిడిపిఒ రాజ్యలక్ష్మి, ఎంఇఒ బి.చంద్రశేఖర్, సూపర్వైజర్లు రేవతి, ఈశ్వరమ్మ, శ్రీదేవి, దౌలత్ ఉన్నిసా తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని కురుపాం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి వినతుల రూపంలో వచ్చే సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి వీలుంటుందన్నారు. మండలానికి చెందిన వనకాబడి గ్రామ గిరిజనులు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారని గ్రామస్తులు తెలిపారు.

నేడు ప్రజా దర్బార్

స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రజాదర్బార్‌లో నియోజకవర్గ ప్రజల సమస్యల వినతి పత్రాల స్వీకరిస్తామని తెలిపారు.

ఏనుగుల దాడిలో ధాన్యం బస్తాలు ధ్వంసం

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని నాగూరులో శ్రీవెంకట గాయత్రి రైస్ మిల్లులో గురువారం రాత్రి ఏనుగులు గుంపు ప్రవేశించి మిల్లులో ఉన్న ధాన్యం బస్తాలతో పాటు బియ్యం బస్తాలను ధ్వంసం చేశాయి. దీంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని రైస్ మిల్ యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. బలిజిపేట మండలం పెద్దింపేటతో పాటు, మండల పరిధిలోని శివ్వాం, కొత్తూరు తదితర గ్రామాల్లో సంచరించిన ఏనుగుల గుంపు గురువారం రాత్రి నాగూరులోకి ప్రవేశించి రైస్ మిల్ ఆవరణలో ఉన్న ధాన్యం, బియ్యం బస్తాలను ధ్వంసం చేశాయి. ఏనుగుల గుంపు నాగూరు గ్రామ పరిసరాల్లో సంచరిస్తుండంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఏనుగుల గుంపు సంచరిస్తుండడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి తక్షణమే ఏనుగుల గుంపును తరలించేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



ఆర్‌టిసి డిపో వద్ద నిరసన తెలుపుతున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

హాస్టల్ సమస్యలపై దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లోని సమస్యలపై దృష్టి సారించాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ వసతి గృహ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. పల్లె నిద్ర కార్యక్రమంపై క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల సమస్యలు తీర్చేదిశగా పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా చాలావరకు హాస్టళ్లలో మెరుగైన వసతులు సమకూరాయని, ఇంకా కొన్ని చోట్ల సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇకపై ఎటువంటి సమస్యలు ఉండరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి వసతి గృహంలో మౌలిక వసతులు కచ్చితంగా ఉండాలని చెప్పారు. ఇప్పటివరకు వినియోగంలో లేని పర్నీచర్, మంచాలను మళ్లీ వినియోగంలోకి తీసుకురావాలని, అవసరమైతే పోల్డింగ్ కాట్స్ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్య అందించాలని, వారి ఆరోగ్య ప్రమాణాలను కూడా పరిశీలించి బాగోగులను చూడాలని సూచించారు. పల్లె నిద్ర, వసతి గృహాలతో పాటు ఆయా గ్రామంలోని సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. గ్రామాల్లో ఉండే సమస్యలపై సంబంధిత అధికారుల దష్టికి తీసుకువచ్చి పరిష్కరించడం ద్వారా ప్రజల మదిలో చిరస్థాయిగా గుర్తుండిపోతారని కలెక్టర్ ఉద్బోధించారు. సమావేశంలో ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో బొమ్మలపై పేర్లను చదివిస్తున్న పిఒ శ్రీవాస్తవ

జీతాల సమస్య పరిష్కరించాలి

విధులు బహిష్కరించి నిరసన తెలిపిన ఆర్‌టిసి అవుట్ సోర్సింగ్ కార్మికులు

ప్రజాశక్తి - సాలూరు

స్థానిక ఆర్‌టిసి డిపో పరిధిలో ఔట్సోర్సింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న మెకానికల్, శ్రామిక్, స్లీపింగ్ తదితర విభాగాల్లో గల కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న జీతాల్లో కోతను సరిచేసి, ప్రతి నెలా ఒకటో తారీకు వేతనాలు చెల్లించాలని కోరుతూ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికులు శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమానికి ఆర్‌టిసి ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ మద్దతిస్తున్నట్లు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్‌వై నాయుడు తెలిపారు. అనంతరం స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స ఆవరణంలో కార్మికులనుద్దేశించి నాయుడు మాట్లాడుతూ డిపో పరిధిలో ప్రతినెల జీతాలు 15వ తేదీ దాటిన తర్వాత వేస్తున్నారని, జీతాలతో పాటే పిఎఫ్ జమ చేయడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాల్లో 9 పండగ సెలవులు అమలు చేయాలని ఉన్నా, సెలవులను ఇవ్వడం లేదని తెలిపారు. కార్మికులకు అగ్రిమెంట్లో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాకుండా ఒక్కో కార్మికుడి నుంచి వెయ్యి రూపాయల నుండి రూ.2వేలు వరకు తగ్గించి ఇస్తున్నా, డిఎంఎ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, వేతనాల సమస్య తీరకుంటే కార్మికులు వారి కుటుంబాలను పోషించేందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందించారు. దీనికి డిఎం ప్రతినిధులతో మాట్లాడుతూ కాంట్రాక్టర్, ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి కార్మికు సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. నిరసనలో ఆర్‌టిసి ఔట్‌సోర్సింగ్ కార్మికసంఘం ప్రతినిధులు రామ్మోహన్, శివ, సింహాచలం, వాసుబాబు, సబాస్టియన్, రాము, రియాజ్, అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పోలీసు సిబ్బంది శాఖా పరమైన, సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎస్‌పి ఎస్‌వి మాధవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీ స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలను ఎస్పీ కూలంకుషంగా విని, విన్నపాలను పరిశీలించి సత్వర పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపుతామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి, పరిష్కారానికి అవకాశం ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సిసి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



పోలీసు సిబ్బంది సమస్యలు వింటున్న ఎస్‌పి మాధవ్‌రెడ్డి

పల్లెపండగ పనులు వేగవంతం : పిఒ

ప్రజాశక్తి -కొమరాడ

పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో పల్లె పండగ కింద చేపడుతున్న పనుల్లో పురోగతి ఉండాలని అంగన్వాడీ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలిడాలని పిఒ అశుతోష్ శ్రీవాస్తవ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. పనులు మరింత వేగవంతం కావాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పిఒ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ యోజన పథకం ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దీనివల్ల ఉచిత విద్యుత్‌తో పాటు అదనపు ఆదాయం లబ్ధిదారునికి లభిస్తుందన్న సంగతిని వివరించాలని చెప్పారు. అదేవిధంగా పిఎం జన్‌మాన్ కింద చేపట్టే గృహాల్లో మరింత పురోగతి ఉండేలా చూడాలని, ఎప్పటికపుడు సమావేశాలను ఏర్పాటు చేసుకొని ముమ్మరంగా పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని కంబవలసలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల నమోదు, ప్రీ స్కూల్ నిర్వహణ, వయసుకు తగిన బరువు, ఎత్తులను పిఒ స్వయంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుంచి సరఫరా చేసే పోష్టికాహారంపై లబ్దిదారులను అడిగి తెలుసుకొని ప్రీ స్కూల్ పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్న విషయంపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని పిఒ ఆదేశించారు. కేంద్రంలో పోషణ్ వాటిక అమలు, పెయింటింగ్స్, మరుగు దొడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో ఎంపిడిఒ మల్లికార్జునరావు, మండల ప్రత్యేక అధికారి ఎ.రాజశేఖర్ రెడ్డి, సిడిపిఒ జి.సుగుణ కుమారి, ఆర్.డబ్ల్యూఎస్ జెఇ గౌరీ శంకర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

పోస్టల్ ప్రయివేటీకరణ చర్యలు ఆపాలి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

తపాలా శాఖలో జరుగుతున్న ప్రైవేటీకరణ చర్యలను వెంటనే ఆపాలని పోస్టల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన గేట్ మీటింగ్లో కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిడిఎస్ ఉద్యోగులకు 8వ పే కమిషన్ అమలు చేయాలని, కమలేష్ చంద్ర కమిటీలోని సానుకూల అంశాలను వెంటనే అమలు చేయాలని, ఐడిసిసిడిసి ప్రతిపాదనలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రవీంద్రనాథ, బి ఉమాశంకర్, ఎం అప్పారావు, గౌరీశంకరావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయానికి చేరిన హైడ్రాలిక్ వాహనం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

హైడ్రాలిక్ వాహనం స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకుందని కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇటీవల 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన 'ఇంకా కార్యాలయానికి చేరని హైడ్రాలిక్ వాహనం' అన్న వార్తకు స్పందిస్తూ శుక్రవారం కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక మున్సిపల్ ప్రజారోగ్య విభాగానికి చెందిన హైడ్రాలిక్ వాహనం మరమ్మతులకు గురైనందున అప్పటి కమిషనర్ విశాఖపట్నంలోని జామీ హైడ్రాలిక్స్ మెకానిక్ షాప్‌కు పంపినట్లు చెప్పారు. ఈ హైడ్రాలిక్ వాహనం మరమ్మతుల ఛార్జీలను సంబంధిత మెకానిక్ యాజమాన్యానికి సిఎఫ్ఎంఎస్ ద్వారా నగదు చెల్లించడంతో ఇటీవల పురపాలక సంఘ కార్యాలయానికి ఆ వాహనాన్ని తీసుకొచ్చినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన చైర్మన్ శివశంకర్

వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఎంఎస్ఎంఇడిసి చైర్మన్

ప్రజాశక్తి -మక్కువ

ఆంధ్రప్రదేశ్ ఎమ్మెస్ఎంఇడిసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ మండలంలోని ఎ.వెంకంపేటలో జనసేన నాయకులు పెంట తిరుపతిరావు వ్యవసాయ క్షేత్రాన్ని శుక్రవారం పరిశీ లించారు. వ్యవసాయ క్షేత్రంలో పండిస్తున్న పంటల వివరాలను తిరుపతిరావును అడిగి తెలుసు కొని పంటల దిగుబడులు గురించి ముచ్చటించారు. అలాగే మార్కెట్ పశువులతో పాటు పంటల విక్రయానికి అందుబాటులో ఉందా అన్న అంశాన్ని కూడా తెలుసుకున్నారు. కార్యక్రమంలో గజపతినరం జనసేన నాయకులు మర్రాపు సురేష్, ఎ.వెంకటంపేట ఎంపిటిసి సభ్యులు దొడ్డి సాయిబాబు, పార్వతీపురం నాయకులు ఎ.మోహన్ రావు, మండల జనసేన నాయకులు గులిపల్లి అప్పలనాయుడు, మేళాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మరణాలపై కలెక్టర్‌కు నోటీసులు

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ కలెక్టర్‌కు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో విద్యార్థుల మరణాలపై గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్ కుమార్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా జిల్లా కలెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. గిరిజన విద్యార్థుల మరణాలపై నివేదిక పంపించాలని నోటీసులో పేర్కొంది.

నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి : పిఒ

ప్రజాశక్తి - పార్వతీపురం

స్థానిక ఐటిడిఎ పరిధిలో ఆర్టికల్ 275(1) పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో పిఒ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలో ఆర్టికల్ 275(1) పనులు కింద చేపట్టిన పనులన్ని సకాలంలో పూర్తికావాలని తెలిపారు. షెడ్యూల్డ్ తెగల గ్రామాల్లో రక్షిత తాగునీరు, రోడ్డు కనెక్టివిటీ, విద్యుత్, గృహనిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను అందించాలని పేర్కొన్నారు. అలాగే గోకులం షెడ్లు, హాత్ బజార్లు, హెల్త్ సెంటర్ల నిర్మాణ పనులు కూడా వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యధోరణి పనికిరాదని, అనుకున్న సమయానికి పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ మణిరాజు, డిఇఇలు, ఎఇఇలు తదితరులు పాల్గొన్నారు.

48 మంది రక్తదానం

ప్రజాశక్తి -పాలకొండ

శ్రీ సత్య సాయి విద్యా సంస్థ ప్రాంగణంలో శుక్రవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి విజయవంతం చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ చిన్నపిల్లల వైద్యులు రవీంద్రకుమార్, హాస్పిటల్ ఆర్ఎంఒ చిరంజీవి ప్రారంభించారు. పల్సస్ సిఇఒ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గేదెల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 48 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకొండ రక్తదాన కేంద్ర సిబ్బంది నాయుడు, సాయి, ఈ కళాశాల అకాడమిక్ అడ్వైజర్ బి.లక్ష్మీనారాయణ, కస్పాండెంట్ డి.వెంకటరమణ, ఎఒ కైలాస్‌రావు, సత్యం, రామకృష్ణ, కేశవరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒత్తిడి తగ్గించడంలో జీవన నైపుణ్యాల పాత్ర కీలకం

ప్రజాశక్తి - పాలకొండ

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు గత వారం నుంచి జీవన నైపుణ్యాల మార్గదర్శనం తరగతులు జరిగాయి. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీవన నైపుణ్యాల మార్గదర్శనం అధ్యాపకులు దూబ సురేష్‌కుమార్ విద్యార్థులకు ఒత్తిడి తగ్గించడం, లక్ష్య నిర్దేశం, సర్దుబాటు వ్యక్తిత్వ నిర్మాణం, నాయకత్వ లక్షణాలు సమయ వినియోగం, పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ఎక్కువ మార్కులు తెచ్చుకునే విధానం మొదలకు విశేషాలపై శిక్షణ ఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీసాల సూర్యనారాయణ, అనంతరావు, బాబురావు, నారాయణరావు, అనుష్‌బాబు, బౌరోతుశంకర్రావు, ఉపాధ్యాయులు సురేష్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు.

హౌస్‌హోల్డ్ సర్వే వేగవంతం

ప్రజాశక్తి - వీరఘట్టం



సమావేశంలో మాట్లాడుతున్న డిడిఒ గోపాలకృష్ణ

గ్రామాల్లో హౌస్ హోల్డ్ సర్వే వేగవంతం చేసేందుకు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వి.గోపాలకృష్ణ సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. త్వరితగతిన సర్వే పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే ఎస్ఎంఇఎ, గృహ నిర్మాణాలు, గ్రామాల్లో జరుగుతున్న పల్లె పండుగ అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేసేందుకు చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.వెంకటరమణ, ఇంజినీరింగ్ కన్సల్ట్ కృష్ణ ప్రసాద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

సంజీవయ్య ప్రేరణతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

దామోదరం సంజీవయ్య ప్రేరణతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లుఓ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య పనిచేయడం గర్వకారణమని అన్నారు. అతి పిన్నవయసులో ముఖ్యమంత్రి అయిన ఘనత ఈయనకే దక్కిందని ప్రసంశించారు. నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ పరిస్థితులను లెక్కచేయకుండా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఇంగ్లీషులో మంచి పట్టు సాధించి అనర్గళంగా మాట్లాడేవారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అనేక మార్లు మంత్రి పదవిని నిర్వహించిన సంగతిని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో అనుకున్న లక్ష్యసాధనకు కృషిచేసి విజయపథాన్ని అధిరోహించాలని కోరారు. డిఆర్ఓ రి కె.హేమలత మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి, చిరుద్యోగం నుంచి ఆయన పయనం ప్రారంభమైందన్నారు. ఆయన ప్రేరణతో యువత ముందుకు సాగాలని ఆమె కోరారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, కె.ఆర్.ఆర్.సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, కలెక్టర్ కార్యాలయ వివిధ విభాగాల పర్యవేక్షకులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, సంక్షేమ సహాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

జిల్లా కేంద్రంలో మూడు రోజుల క్రితం మున్సిపాలిటీకి బదిలీపై వచ్చిన కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లు శుక్రవారం పట్టణ పరిధిలో గల పలు వార్డుల్లో పర్యటించారు. కమిషనర్ ముందుగా మెయిన్ రోడ్డు, రాయగడ రోడ్డు, కంచరవీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పనులను, అన్నా క్యాంటీన్‌ను పర్యవేక్షించారు. అనంతరం అడ్డాపుశీలలో గల టిడ్కో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా 1,2 వార్డుల పరిధిలో పారిశుధ్య పనులను చేయించడంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించి శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సచివాలయాల కార్యదర్శులకు, సంబంధిత మేస్త్రీలకు మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధాన రహదారిపై వేసిన భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించే దిశగా పనిచేయాలని సూచిస్తూ, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పకీరు రాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.



పిల్లలతో ముచ్చటిస్తున్న పిఒ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి : పిఒ

ప్రజాశక్తి - సీతంపేట

అంగన్వాడీల్లోని చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందించాలని ఐటిడిఎ పిఒ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా సోమగండి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార మెనూను పరిశీలించారు. అదే విధంగా చిన్నారుల ఎత్తు, బరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. చిన్నారులు నేర్చుకున్న విషయాలను పరిశీలించారు. నెలకు ఒకసారి విద్యార్థుల ఎత్తు, బరువులను చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎప్పటికప్పుడు స్టాక్ చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సిడిపిఒకు సూచించారు. అదే విధంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. భూ సమస్యలకు సంబంధించిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని గ్రామస్తులు కోరగా, రోడ్డు ఇప్పటికే మంజూరైందని, పనులు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.గీతాంజలి, సిడిపిఒ పి.రంగలక్ష్మి, ఆర్ డబ్ల్యుఎస్ జెఇ ఆర్ సత్యం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎస్ మిగులు జలాలు అందించాలి

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

వెంగళరాయ సాగర్ అదనపు ఆయకట్టు మిగులు జలాలు తమ గ్రామాలకు వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయా ఆయకట్ట రైతులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు వినతి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతానగరం మండలం కోట సీతారాంపురం, పూనుబుచ్చింపేట, జానుమల్లువలస, గాదెలవలస గ్రామాలకు, బొబ్బిలి నియోజకవర్గంలోని కలవరాయి, వాకాడవలస, అన్నంనాయుడువలస గ్రామాలకు వెంగళరాయసాగర్ అదనపు ఆయకట్టు మిగులు జలాలు రావాల్సిన ఉండగా, అధికారుల అలసత్వంతో పనులు జరగక సాగునీరందటం లేదని అన్నారు. ఆయా గ్రామాల పరిధిలో గల చెరువులు నింపేందుకు సుమారు 20ఏళుగా ప్రతిపాదనలు చేస్తున్నా పరిష్కారం కావడంలేదని తెలిపారు. కలవరాయి, వాకాడవలసలో భూ సేకరణ జరిగి రైతులు సొమ్ము వంచితే చేసియున్నారని, మధ్య మధ్యలో కాలువలు తీసి అసంపూర్తిగా పనులు నిలిపివేశారని అన్నారు. ఆయా గ్రామాల భూముల్లో నీటి సదుపాయాలేక పంటలు పండడం లేదన్నారు. ఎమ్మెల్యే స్పందించి వెంగళరాయ అదనపు ఆయకట్టు మిగులు జలాలను తమ గ్రామాల చెరువుల్లో నింపేందుకు నిధులు మంజూరు చేయించి, రైతుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, నీటి వినియోగదారుల సంఘ అభ్యర్థులు, సహకార సంఘం అధ్యక్షులు, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

పనిప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

ప్రజాశక్తి - బలిజిపేట



కూలీలనుద్దేశించి మాట్లాడుతున్న మన్మధరావు

ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఎన్ఎంఎంఎస్ యాప్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు డిమాండ్ చేశారు. మండలంలోని వంతరంలో ఉపాధి కూలీల సమస్యలను శుక్రవారం ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచేలా తన విధానాలు ఉన్నాయని విమర్శించారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌తో కూలీలకు నరకం చూపిస్తున్నారని, రెండు పూటలా పనుల వల్ల వ్యవసాయ పనులు చేసుకోలేక పశువులు, గొర్రెలు కాసుకోలేక కష్టానికి సుఖానికి వెళ్లలేక, ఎండవేడికి గురై నానా అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వస్తే ఒక్కపూట ఉపాధిహామీ పనులు ఇస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు తగ్గుతున్న నేపథ్యంలో 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువు ధరలకు అనుకూలంగా రూ.600 కూలి ఇవ్వాలని, పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీరు, మజ్జిగ, వేసవి అలవెన్స్ అమలు చేయాలని, వృద్ధులకు, వికలాంగులకు, గర్భిణులకు ఉపాధి హామీ చట్ట ప్రకారం తేలికపాటి పనులు అప్పజెప్పాలని అన్నారు. ఉపాధి హామీని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పీసా వెంకటస్వామి, నరసింహులు, ప్రసాద్, దావీదు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

పీసా చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - కొమరాడ

పీసా చట్టం అవగాహన గిరిజనులకు తప్పనిసరిగా ఉండాలని ఎంపిడిఒ ఎం.మల్లికార్జున రావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిసత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల 7 షెడ్యూల్ గ్రామాల్లో ఈ పీసా చట్టంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మర్రాపు రాధాకష్ణ, ఎంటిఒలు రవీంద్ర, శేఖర్, పాపారావు, భీమయ్య, నాగరాజు, హరిప్రసాద్, అనంతరావు, క్రాంతి కుమార్ అన్నారు

గుమ్మలక్ష్మీపురం : జియమ్మ వలస మండల పరిషత్ కార్యాలయంలో పీసా చట్టంపై ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎస్.రమేష్ మాట్లాడుతూ షెడ్యూల్ గ్రామల్లో పీసా చట్టానికి విశిష్ట అధికారాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. గ్రామపంచాయతీలో ఏ కార్యక్రమాన్నైనా గ్రామ సభ ఆమోదిస్తేనే పంచాయితీ సభ్యుల తీర్మానాలు చెల్లుబాటవుతాయని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో అటవీ సంపద, మైనింగ్, నీటిపారుదల, సహజవనరులు మొదలైన వాటిపై పంచాయితీ సభ్యుల తీర్మానంతో పాటు గ్రామైఖ్య సంఘాల తీర్మానాలకు కూడా అంతే ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమానికి ద్రాక్షిని, కొండచిలుకాం, కొండనిడగళ్లు, బల్లేరు, టికెజమ్ము, గొర్లి, గొర్లివలస, కూటాం, పాండ్రసింగి తదితర గ్రామాల నుంచి మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

సీతంపేట: మండలంలోని 102 గ్రామాల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వార్డుసభ్యులతో స్థానిక ఐటిడిఎలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కె.గీతాంజలి మాట్లాడుతూ పీసా విధులు బాధ్యతలపై శిక్షణ నిర్వహించారు. పీసాతో గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పీసా గ్రామాల్లో అనుమతితోనే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిపి బి.ఆదినారాయణ, భామిని ఎంపిడిఒ కె.సత్యం, రీసెర్చ్ పర్సన్లు, కార్యదర్శులు రామకృష్ణ, వినోద్ కుమార్, శ్యామ్, పాపారావు, రాజశేఖర్, రాజారావు తదితరులు పాల్గొన్నారు



మక్కువలో విజయగౌరికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

విజయగౌరికి మద్దతుగా యుటిఎఫ్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - మక్కువ

పిడిఎఫ్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కె.విజయగౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని యుటిఎఫ్ విస్తృతంగా ప్రచారం చేపట్టింది. శుక్రవారం ఆమెకు మద్దతుగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాస్కరరావు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు మధు, జిల్లా కార్యదర్శి మత్స శంకరరావు ప్రచారం నిర్వహించారు. గురువారం వెంకట బైరిపురంలోని ఎపి మోడల్ స్కూల్, కాశీపట్నంలో గల కెజిబివి పాఠశాల, మక్కువ, వైఎస్‌వలసలో జూనియర్ కాలేజీ, ఉపాధ్యాయులను కలిసి విజయ్‌గౌరి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, సిపిఎస్ రద్దు, జీవో 117 రద్దు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఆర్థిక బకాయిలు విడుదల కోసం పోరాడే వ్యక్తులను శాసనమండలికి పంపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు సిహెచ్ ధనుంజయరావు, టి.సత్యనారాయణ, పైడిరాజు పాల్గొన్నారు



సీతానగరం : ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని అంటిపేట, కాసాయిపేటలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపిడిఒ పి.త్రివిక్రమరావు శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీలంతా పనిచేయాలని, కనీస మద్దతు ధర ఉంటుందని అన్నారు. అలాగే పల్లె పండుగలు మంజూరైన సిసి రోడ్లు, గోశాలల నిర్మాణాల్లో పనులు ఈ మార్చిలోగా పూర్తి చేయాలన్నారు ఆయనతో పాటు ఇఒపిఆర్‌డి కెకె కుమార్ వర్మ, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వీరఘట్టం : ఉపాధి పనులు నిబంధనల ప్రకారం పని చేస్తే శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుందని ఎంపిడిఒ బి.వెంకటరమణ వేతనదారులకు సూచించారు. మండలంలోని చిదిమిలో చేపడుతున్న ఉపాధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పనుల్లో కూడా సమయం పాటించాలని, వేతనదారులకు సూచించారు.

రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - కురుపాం

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జి.సత్యనారాయణ, వరప్రసాద్ అన్నారు. మండలంలోని మొండెంఖల్‌లో రహదారి భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రహదారి భద్రతా నియమాలిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించి మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని, ద్విచక్రవాహం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీలకంఠపురం ఎస్ ఐ ఎ.నీలకంఠరావు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు: ట్రాఫిక్ నిబంధనలపై ఆర్టీసీ డ్రైవర్లు విధిగా అవగాహన పెంచుకోవాలని టౌన్ సిఐ బి.అప్పలనాయుడు కోరారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ లో రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణ పరిధిలో జనసమూహం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. గంజాయి, సారాయి వంటి మత్తు పదార్థాలను ఆర్టీసీ బస్సుల్లో రవాణా చేయరాదని చెప్పారు. ఒకవేళ రవాణా చేసినట్లయితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎంవిఐ జెవి ఎస్ఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులు తన కుటుంబ సభ్యుల్లా భావించి వాహనాలను నడపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం భాస్కరరెడ్డి, యూనియన్ నాయకులు ఎంఎస్ నారాయణ పాల్గొన్నారు.



సాలూరు : డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతున్న సిఐ అప్పలనాయుడు

సీతానగరం: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఎస్ఐ ఎం.రాజేష్ అన్నారు. మండలంలోని సుభద్ర సీతారాంపురంలో మాదక ద్రవ్యాల అనార్థాలను వివరిస్తూ మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, యువతీ యువకులతో పాటు గ్రామస్తులతో అవగాహన నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుందని, అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తుందన్న విషయాలను విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువతీ యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్విన్‌పేటలో పల్లెనిద్ర

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని ఎల్విన్ పేట పంచాయతీలో గురువారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ టి.కనకదుర్గ భద్రగిరి పిటిజి పాఠశాలలో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. చదువులో ఏ మేర పట్టు సాధించారనే దానిపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనశాలకు వెళ్లి విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. రానున్న పదో తరగతి పరీక్షలు దృష్ట్యా ఇప్పటి నుంచే విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. శుక్రవారం ఉదయం జెకెపాడు, ఎల్విన్‌పేట పర్యటిం చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఎంపిడిఒ సాల్మన్ రాజు, హౌసింగ్ ఎఇ రెడ్డి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, నరేష్ ఐసిడిఎస్ ఇన్చార్జి పిఒ రాజ్యలక్ష్మి, మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

మదుము ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి -గరుగుబిల్లి

గౌరీసాగరం చెరువుకు మదుమును ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపిడిఒ జి.పైడితల్లికి పెదగుడబకు చెందిన మరడాన తిరుపతిరావు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పెదగుడబ రెవెన్యూ పరిధిలో గౌరీసాగరం చెరువు కింద సుమారు 30 ఎకరాల పైబడి ఆయకట్టు ఉందని, గతంలో ఉన్న మదుమును కప్పేసి ధ్వంసం చేశారన్నారు. దీంతో మదుము మరమ్మతులకు గురికావడంతో ఆయకట్టుకు సాగునీరందకపోవడంతో పంటలు పండక రైతులు ప్రతి ఏటా నష్టపోవాల్సి వస్తుందన్నారు. అలాగే గ్రామంలో పండ్ల తోటల్లో ఉపాధిహామీ చట్టంలో పనులను కల్పిస్తే పండ్ల తోటలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. పండ్ల తోటల చుట్టూ కందకాలు వేసేలా పనులు కల్పించాలని ఆయన కోరారు.

25 మందిపై బైండోవర్ కేసులు

సాలూరు : పట్టణంలోని చినహరిపేట, ఎరుకలివీధి, బంగారమ్మ కాలనీలకు చెందిన 25మందిపై మండల తహశీల్దార్ బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు టౌన్ సిఐ బి.అప్పలనాయుడు చెప్పారు. ఒక్కొక్కరు రూ.2 లక్షలు చొప్పున జరిమానా చెల్లించేలా వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. నాటు సారా విక్రయించినా, తరలించినా వీరిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. శుక్రవారం వీరిని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో హాజరుపర్చినట్లు సిఐ చెప్పారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

సీతానగరం : రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలను ఆధార్ కార్డుతో రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎఒ ఎస్.అవినాష్ అన్నారు. మండలంలోని కాశీపేటలో రైతుల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర పథకానికి, రాబోయే ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి వివరాలను పూర్తిస్థాయిలో ఆన్లైన్లో చేసుకోవాలన్నారు రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

కుషాలో గిరిజన సంప్రదాయ పండగ

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని వనకాబడి పంచాయతీ కుషాలో జరుగుతున్న గిరిజన సాంప్రదాయ పండగైన శిరసు, గజం, జాతరమ్మ గ్రామ దేవత పండగలు జరిగాయి. ఈ పండగకు ఒడిశా - ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో గల సుమారుగా 15 నుండి 20 గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు. గిరిజన సాంప్రదాయాల కట్టుబాటులతో థింసా నృత్యాలతో గిరిజన వేషధారణతో యువతీ, యువకులు, పెద్దలంతా పెద్ద ఎత్తున పాల్గొని గిరిజన దేవతలైన జాతరమ్మ సత్రమ్మ వంటి దేవతలకు మొక్కులు చెల్లించారు.

పెరటితోటల పెంపకంతో ఆరోగ్యవంతమైన దిగుబడులు

ప్రజాశక్తి - పాచిపెంట

పెరటి తోటల పెంపకంతో రైతులు ఆరోగ్యవంతమైన దిగుబడులు సాధించవచ్చునని మండల ప్రత్యేక అధికారి, జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అధికారి వి.రాధాకృష్ణ అన్నారు. మండలంలోని పలు గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ముందుగా గ్రామ సందర్శనలో భాగంగా బద్నాయక వలస లో ఏపీ సీఎంఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతు అ డారి ప్రదీప్ 200 లీటర్ల ద్రవ జీవామృతం తయారీని పరిశీలించారు. గ్రామంలో పెరటి తోటలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, ద్రవ జీవామృతం వేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన దిగుబడులు పొందవచ్చునని రైతులకు సూచించారు. అలాగే పల్లెపండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్యం, వీధిలైట్లు, తాగునీటి సరఫరా తదితర నిర్వహణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బివిజె పాత్రో, ఎఒ కె.తిరుపతిరావు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల పనులు వేగవంతం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మండలంలో ఉపాధి హామీ ఆధ్వర్యంలో జరుగుతున్న నీటి కుంటలు, ఇంకుడు గుంతలు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి, డిఎల్‌డిఒ రమేష్ రామన్ అన్నారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి మండలంలోని పెద్ద బొండపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులు, చెత్తశుద్ధి కేంద్రాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలు ప్రతి వేతనదారునికి కనీసం రూ.300 తగ్గకుండా ఆదాయం వచ్చేలా పని కల్పించాలని, అందుకు క్షేత్ర సహాయకులు, సాంకేతిక సిబ్బంది సమన్వయం చేసుకొని పని చేయాలని కోరారు. గ్రామం శుభ్రంగా ఉండేందుకు వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలు నిరంతరం పనిచేసేలా కార్యదర్శి శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పరిశుభ్రం, రుచికరంగా ఉండేలా ప్రధాన ఉపాధ్యాయులు నిత్యం పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రమణమూర్తి, ఎపిఒ కృష్ణారావు, మండల జెఇ చంద్రమౌళి, సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు గౌరీ తదితరులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి

HAPPY Birthday

నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే

లోకం నాగ మాధవి

జన్మదినోత్సవ ప్రత్యేక అనుబంధం

Advt. Feature

శనివారం 15-02-2025 | విజయనగరం జిల్లా | 16 పేజీలు

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

- నా దగ్గరకు వస్తే న్యాయం జరుగుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరిగింది
- రూ.200 కోట్లతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి
- నియోజకవర్గంలో 2 అగ్నిమాపక కేంద్రాలు

'ప్రజాశక్తి'తో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి

"ప్రతి పల్లె వెలగాలి.. ప్రతి చేతికీ పనివ్వాలన్న లక్ష్యంతో ముందుకు వెలుతున్నాం. ఈ ప్రయాణంలో ఎన్నో అవరోధాలు.. మరెన్నో అడ్డంకులు.. అనుకున్నంత వేగంగా కనెక్టు కాలేకపోతున్నాం. అయినా ఇది ఆగే యజ్ఞం కాదు."

వివరాలు 2లో







Happy Birthday

నిరంతరం సమాజానికి సేవ చేయాలనే
మీ కోరిక మిమ్ములను ముందుకు నడిపిస్తుంది.
నిరంతరం శ్రమిస్తూ...
కష్టపడితే సాధ్యం కానిదేదీలేదు
అని నిరూపిస్తూ చేపట్టే
ప్రతీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ
నెల్లిమర్ల నియోజకవర్గాన్ని
అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే

శ్రీమతి లోకం నాగ మాధవి గారికి

జన్మదిన శుభాకాంక్షలు



బాల అప్పలరాజు జనసేన పార్టీ సీనియర్ నాయకులు, గోవిందపురం, పూసపాటిరేగ మండలం	**చెల్లుబోయిన నర్సింగరావు** జనసేన పార్టీ సీనియర్ నాయకులు, భోగాపురం మండలం	**కోట్ల రఘు** సర్పంచ్, కొవ్వాడ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పూసపాటిరేగ మండలం	**మట్టా అయ్యప్పరెడ్డి** సర్పంచ్, గూడెపువలస, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, భోగాపురం మండలం

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



- నా దగ్గరకు వస్తే న్యాయం జరుగుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరిగింది
- నెల్లిమర్ల నియోజకవర్గంలో రెండు అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు
- రూ.200కోట్లతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి
- 'ప్రజాశక్తి'తో ఎమ్మెల్యే లోకం నాగమాధవి

ప్రజాశక్తి - పూసపాటిరేగ/భోగాపురం

రాష్ట్రంలోనే నెల్లిమర్లను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి తెలిపారు. నెల్లిమర్ల సిగలో విశాలమైన తీరం, జాతీయ రహదారి, పరిశ్రమలతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్నాయని, వీటన్నింటినీ ఉపయోగించుకొని ఒక మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని ప్రజాశక్తికి ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. విశేషాలు ఎమ్మెల్యే మాటల్లోనే...

ప్రతి పల్లె వెలగాలి.. ప్రతి చేతికీ పనివ్వాలి అన్నదే లక్ష్యంగా ముందుకు వెలుతున్నాం. ఈ ప్రయాణంలో ఎన్నో అవరోధాలు.. మరెన్నో అడ్డంకులు..అనుకున్నంత వేగంగా కనెక్టవ్వలేకపోతున్నాం. అయినా ఇది ఆగే యజ్ఞం కాదు. ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలను అందిపుచ్చుకోవడంలో విజయనగరం జిల్లాలోనే మొదటిస్థానంలో ఉన్నాం. గోకులాలుగాని, ప్రహరీలు గాని, ఫిష్‌పాండ్‌గాని అంటే గ్రామీణ అభివృద్ధికి కావాల్సినవన్నీ చేస్తున్నాం. ఎన్‌ఆర్‌ఇజిఎస్ నుండి వచ్చిన ప్రతిదానిలో ముందున్నాం.

> "రామతీర్థసాగర్ ప్రయార్టీగా పెట్టాం. కానీ అది ఫేజ్ 2కు వెళ్లిపోయింది. అది నాకు చాలా బాధాకరం అనిపించింది. దానిపై నేను చాలా వర్కు చేసాను. రెండు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లినప్పుడు దానిపై చర్చించాను. ఇరిగేషన్ మంత్రిని కలిసాను. లోకల్ మినిస్టర్ సపోర్టు తక్కువ కావడంతో రెండో ఫేజ్‌కు వెళ్లిపోయింది. కానీ నేను అడిగిందేంటంటే 2026 జూన్‌కు ఎయిర్‌పోర్టును పూర్తి చేస్తామని చెబుతున్నారు కాబట్టి రామతీర్థ సాగర్‌ను కూడా పూర్తి చేయాలన్నది నా కోరిక. ఇది ఎన్నికల హామీ కాబట్టి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ కూడా దీనిపై హామీ ఇచ్చారు. ఇటీవల కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడా ఆర్ అండ్ ఆర్ రూ.108 కోట్లు రెండు నెలల్లో ఇస్తామని చెపుతున్నారు. చంపావతి నదీ జలాలు వృథా అయిపోతున్నాయి."

పల్లె పండగల్లో భాగంగా రోడ్లు, కాలువలు 50 శాతం మా నాయకులు పవన్‌కళ్యాణ్ చేయూత ఇచ్చి చేయిస్తున్నారు. అయితే కాలువలు ఫుల్‌గా చేయలేకపోతున్నాం. ఎందుకంటే ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు కావడం లేదు. మంజూరు కాగానే సంపూర్ణంగా చేస్తాం. ఇరిగేషన్ చెక్ డ్యామ్‌లకు రూ.కోటి ఇచ్చారు. వీటిని నాలుగు మండలాల్లో ఎక్కడ మనకు అవసరమన్నది పరిశీలిస్తున్నాం.

నియోజకవర్గంలో గెడ్డలు, చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించే శారు. ఇప్పటికే చాలా లే అవుట్‌లను పరిశీలించాం. అక్రమణలు తొలగించే ప్రయత్నం చేస్తున్నాం. పెద్ద చెరువుల్లోకి నీరు వచ్చే కాలువలు ఆక్రమణపై చాలా సీరియస్‌గా తీసుకుంటాం. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల మంజూరు కోసం డబ్బులు కలెక్షన్ చేసే పద్దతితో గతంలో ఉండేది. అటువంటి పరిస్థితి ఇప్పుడు లేదు. అధికారులు కక్కుర్తి పడితే పడాలి తప్ప నాయకులెవరైనా తీసుకుంటే ఊరుకునేది లేదు. రాజకీయాన్ని డబ్బు కోసం వాడకూడదన్నది నా లక్ష్యం. ఎన్నికల ముందు అదే చెప్పాను.. ఇప్పుడూ అదే చెబుతున్నాను. కానీ చాలా మందికి అది రుచించడం లేదు.

> "నియోజకవర్గంలో కాలుష్యం ఒకటి చాలా ఇబ్బంది పెడుతోంది. ఏ చర్య తీసుకుందామన్నా చాలా ఫోన్‌కాల్స్ వచ్చేస్తున్నాయి. కానీ మా అధినేత పవన్‌కళ్యాన్ ఏం చెబితే అదే ఫైనల్‌గా వింటానని అందరికీ చెప్పేసాను. తాగునీరు, సాగునీరు. మొత్తంగా చూస్తే జిల్లాలో నెల్లిమర్ల నియోజకవర్గం నీరు లేనిది. మిగిలి నియోజకవర్గాల్లో ఏదో ఒక సోర్సు ఉంది. ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. మనకు మాత్రం బోర్లే ఆధారం. బోర్లమీద ఎన్నాళ్లు వెల్లగలం, అందుకనే పవన్‌కళ్యాణ్‌కు డిటైల్ రిపోర్ట్ ఇచ్చాను. పంచాయతీ వైజ్ కూడా ఇస్తున్నాను. తోటపల్లి కాలువ చీపురుపల్లి దాకా వచ్చి ఆగిపోయింది. దానిపై దృష్టి పెట్టి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావుతో మాట్లాడాను. తోటపల్లి కాలువ వస్తే కొంత ఊరట కలుగుతుంది."

నియోజకవర్గంలో రెండు పార్టీలూ కలసి పనిచేయడం కష్టంగా ఉందని టిడిపి నాయకులు అంటున్నారు. పైన అధిష్టానంలో ఇద్దరు నాయకులూ కలసి పనిచేసినప్పుడు ఇక్కడ మనమెందుకు కలసి పనిచేయలేమన్నది నా ప్రశ్న. అనవసరంగా లేనిపోని రచ్చ మానేసి అభివృద్ధి కోసం కలసి రావాలని నా పిలుపు. నియోజకవర్గంలో ప్రజలు రాజకీయంగా చాలా అవగాహన ఉన్నవారు. అది నాకు బాగా నచ్చింది. ఏది మంచో, ఎవరు ఏంటో గుర్తించగలరు. పిపిపి పద్దతిలో పరిశ్రమలు పెట్టాలనుకుంటున్నాను. వారి కాళ్లమీద వారిని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాను. డ్వాకా గ్రూపులకు పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వాలని కుంటున్నాను. ఫుడ్‌ప్రాసెసెంగ్ యూనిట్‌లు పెట్టుకుందాం అంటున్నాను. పంటల్లోకి వెలితే ఎక్కువ ప్రాధాన్యత జొన్న , నువ్వుకు ఇస్తున్నాం. అధికంగా అదాయం వచ్చే కూరగాయలు, పువ్వులకు ఇవ్వాలన్నదే మా ఉద్దేశం.

మోదవలసలో మార్కెట్ యార్డు, రఘుమండ దగ్గర వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలన్నది ఉద్దేశం.

> "సమాజంలో అవినీతి, లంచగొండి తనం పోగొట్టాలన్నది ఆ ఆలోచన. దశాబ్దాలుగా పాతుకుపోయిన దాన్ని నేను ఒక్కసారి జీరో చేయలేనన్న సంగతి తెలుసు. కానీ నాకు వీలైనంత మట్టుకు దాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాను. పేదల దగ్గర, పెద్దల దగ్గర ఒకేలా ఉంటే దాన్ని నేను సహించను. లే అవుట్ వాడు వెళ్లి మ్యుటేషన్ చేసుకోవడానికి ఎంతో కొంత ఇవ్వగలడు. అదే పేదోడు ఇవ్వలేడు. అందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు పెట్టింది. ఫ్రీగా చేసుకోమన్నప్పుడు మరలా నువ్వు డబ్బులు ఇవ్వరా అంటే ఎంతవరకూ సమంజసం. రెవెన్యూ పెద్ద సమస్య. దాన్ని మనం ఎంతవరకూ మార్చగలమన్నది మిలియన్ డాలర్ల క్వచ్చన్."

ఇంటర్నేషనల్ ప్రమాణాలతో కట్టాలన్న ఉద్దేశం ఉంది. ఇంటర్‌నేషనల్ స్టాండర్స్‌లో 20 గ్రౌండ్‌లను అభివృద్ధి చేద్దామనుకుంటున్నాను. ప్రభుత్వానికి నేను మనీ జనరేట్ చేసేందుకు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్స్ లాంటివి ఏర్పాటు చేయాలన్నదే నా ఉద్దేశం. పూసపాటిరేగ మండలం పేరాపురం వెల్లి అక్కడ అందరిని ఎడ్యుకేట్ చేసి టమాటా ప్రాసెసింగ్ యూనిట్ వచ్చేలా ఏర్పాటు చేస్తున్నాం.

భోగాపురం రైతు బజారు త్వరలో ప్రారంభమవుతోంది. పూసపాటిరేగ ఒకటి ప్లాన్ చేస్తున్నాం. పర్యాటకంగా మా ఆలోచన ఏంటంటే పర్యాటక ప్రాంతాల్లో హోలిస్టిక్ ఎప్రోచ్ జరగాలి. ఒక్క రిసోర్సు మాత్రమే ఉంటే అవి కొనసాగవు. దానికి అనుసంధానంగా రకరకాల ఎప్రోచ్ ఉండాలి. ఒక ప్యామిలీ వెలితే అందరికీ అక్కడ కావాల్సినవన్నీ దొరికేలా ఏర్పాట్లు ఉండాలి. రామతీర్ధం ప్రాంతాన్ని ప్రత్యేకంగా పర్యాటకంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నాం. దానిపై కసరత్తు జరుగుతోంది. ఎడ్వంచర్ టూరిజం, ఎకో టూరిజం లాంటివి పెట్టాలని ఉంది. రూ.200కోట్లతో ప్రతిపాదనలు పెట్టాం. నియోజకవర్గంలో రెండు అగ్నిమాపక కేంద్రాలు మంజూరయ్యాయి. వాటిలో ఒకటి భోగాపురం, మరొకటి పూసపాటిరేగలో ఏర్పాటు కానున్నాయి.

> "నియోజకవర్గ పరిధిలో ఉన్న విశాల తీరంలో చిన్న చిన్న పరిశ్రమలు పెట్టి ఉపాధి అవకాశాలు పెంచాల్సి ఉంది. నా ఆలోచన ఏంటంటే ఎవరినో ఇన్వెస్టర్‌ను తీసుకువచ్చి ఆయనకు ఎకరాలు ఎకరాలు రాసేసే కన్నా పేదవారికి మనమేదైనా స్వయం ఉపాధి కల్పించడమన్నదే నా ఆలోచన. తద్వారా పంచాయతీలకు నిధులు సమకూర్చాలనే ఉంది. రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలు నన్ను గెలిపించారు. అందులో రాజకీయ నాయకుల పాత్ర లేదని చెప్పడంలేదు గానీ ప్రజల పాత్ర ఎక్కువగా ఉంది. అదే నన్ను వారికి కనెక్ట్ చేసింది. వారికి ఏదో చేయాలని తపన పడుతున్నాను. నా దగ్గరకు వస్తే న్యాయం జరుగుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరిగింది. దాన్ని వమ్ముచేయదలుచుకోలేదు. నేను ఈ పనిచేస్తే తరువాత నేను ఎమ్మెల్యేను కాలేనేమోనన్న భయం నాకు లేదు. ప్రజలే అది డిసైడ్ చేస్తారు. నేను చేసిన పనులు బట్టి ప్రజలే నన్ను గెలిపిస్తారన్న నమ్మకం, ధైర్యం నాకు ఉంది. ఆధైర్యంతోనే ముందడుగు వేస్తున్నాను. చాలా మంది మీరు ఇలా చేస్తే నెక్స్ట్ టైం ఎమ్మెల్యే అవ్వరంటారు. ఎక్స్ టైం తరువాత ముందు ప్రస్తుతం నేను ఎమ్మెల్యేను అంటాను."


Happy Birthday
జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, నిగర్వి, పేదల పెన్నిధి, నిత్యం ప్రజలకు
అందుబాటులో ఉండే ప్రజా నాయకురాలు నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే
శ్రీమతి లోకం నాగ మాధవి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి లోకం నాగ మాధవి గారు
ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గం
కంది అప్పలనాయుడు
టిడిపి గ్రామ అధ్యక్షులు
ఇజ్జురౌతు ఈశ్వరరావు
టిడిపి నాయకులు
ఇజ్జురౌతు అప్పలరాజు
సర్పంచ్
రెల్లివలస గ్రామ పంచాయతీ - పూసపాటిరేగ మండలం


HAPPY BIRTHDAY
నిరంతరం సమాజానికి
సేవ చేయాలనే మీ కోరిక
మిమ్ములను ముందుకు నడిపిస్తుంది.
నిరంతరం శ్రమిస్తూ...
కష్టపడితే సాధ్యం కానిదేదీలేదు అని నిరూపిస్తూ
చేపట్టే ప్రతీ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ
నెల్లిమర్ల నియోజకవర్గాన్ని
అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే
శ్రీమతి లోకం నాగ మాధవి గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీమతి లోకం నాగ మాధవి గారు
ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గం
నక్కాన రమణ
జనసేన పార్టీ మండల నాయకులు
కందివలస గ్రామం, పూసపాటిరేగ మండలం

ఊహించని అభివృద్ధి జరుగుతోంది



నెల్లిమర్ల నియోజక వర్గంలో ఊహించని అభివృద్ధి జరిగేలా ఎమ్మెల్యే లోకం నాగమాధవి కృషి చేస్తున్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారు. చిన్న పల్లెల్లో కూడా రహదారి, కాలువలు ఉండాలన్నదే ఎమ్మెల్యే ఉద్దేశం. అందుకే కోట్లాది రూపాయలతో బిటి రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఏ గ్రామం వెళ్లినా పల్లె పండగలో భాగంగా కోట్లాది రూపాయలతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఒక్కసారే అన్ని గ్రామాల్లో పనులు చేపట్టడంతో ప్రజలు సంతోషంతో ఉన్నారు. మరుగున పడిన రహదారులను సైతం వేస్తున్నారు. తాగునీరు, సాగునీరుపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యేకు ఉంది. త్వరలో ఆ పనులు కూడా జరుగుతాయి. తీరప్రాంత అభివృద్ధి, మత్స్యకారుల సమస్యలు ఆమె దృష్టిలో ఉన్నాయి. ఎవరు చెప్పినా, చెప్పకపోయినా నియోజకవర్గంలో ఏ మూలన ఏ సమస్య ఉందో ఎమ్మెల్యేకు తెలుసు. అన్నీ పరిష్కరిస్తారు. నియోజకవర్గమంతా అభివృద్ధి పథంలో నడిపిస్తారు. ఈ ఆరు నెలల్లోనే అభివృద్ధి అంటే ఏమిటో చూపించారు. గత పాలకులకు, ఎమ్మెల్యే నాగమాధవికి చాలా వ్యత్యాసం ఉంది. ప్రజాసేవకే పదవులని ఆమె అంటుంటారు. ప్రతి గ్రామంలోనూ చాలా మందిని ఆమె పేరుపెట్టి పిలవగలరు. అంతగా ప్రజలతో మమేకమయ్యారు. అందుకే ఆమె అంతటి భారీ మెజార్టీతో విజయం సాధించగలిగారు. ఎమ్మెల్యే భర్త ప్రసాద్‌కి గ్రామీణ అభివృద్ధిపై మంచి పట్టుంది. పాలనలో ఆయన సూచనలు, సలహాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ప్రజల నాడిని పట్టుకోగలిగారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఈ ఆరు నెలల్లో మా పంచాయతీలో రూ. 30 లక్షలతో సిసి రోడ్లు, కాలువలు చేసుకోగలిగాం. గులివిందలపేటకు రూ.35 లక్షలతో బిటి రోడ్డు నిర్మిస్తు న్నారు. రెండో విడతలో రూ.40 లక్షలతో పనులు చేస్తాం. గత ప్రభుత్వంలో అభివృద్ధి జీరో అని చెప్పాలి. ఈ ప్రభుత్వం, ఈ ఎమ్మెల్యేతో మా గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుంది.

- బాలా అప్పలరాజు, జనసేన మండల నాయకులు,
గోవిందపురం, పూసపాటిరేగ మండలం

6 నెలల్లోనే రూ.70 లక్షలతో పనులు

ప్రజాశక్తి - పూసపాటిరేగ



ఎమ్మెల్యే లోకం నాగమాధవి సహకారం, కూటమి పెద్దలు చొరవతో ఈ ఆరు మాసాల్లో అద్భుతంగా గ్రామాభివృద్ధి చేసుకుంటున్నాం. గత మూడున్నరేళ్లుగాపంచాయతీ సర్పంచ్‌గా మేము ఉన్నా కనీస అభివృద్ధికి గత పాలకులు సహకరించలేదు. ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యే సహాయంతో పంచాయతీ, పల్లె పండగ నిధులు సుమారుగా రూ.70 లక్షలతో పనులు జరుగుతున్నాయి. పల్లె పండగలో భాగంగా రూ.15 లక్షలతో సిసి రోడ్లు వేశాం. రెండో విడత కూడా పనులు చేస్తాం. ముఖ్యంగా మా గ్రామంలో పారిశుధ్యం గురించి ఎమ్మెల్యే దృష్టిలో పెట్టాం. సామూహిక మరుగుదొడ్లు చాలా అవసరం. దానిపై కసరత్తు సాగుతోంది. ఈ ప్రభుత్వం గ్రామాభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతో ఉంది. అందుకే ఉపాధి హామీ ద్వారా పుష్కలంగా నిధులు ఇస్తున్నారు. ప్రతి గ్రామంలో పల్లె పండగ పనులు చేపడుతున్నారు. గతంతో పోలిస్తే ఎమ్మెల్యేగా లోకం మాధవి వచ్చిన తరువాత లంచగొండి తనం చాలా తగ్గిందని చెప్పాలి. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఆగిపోయిన అభివృద్ధికి ప్రభుత్వం, ఎమ్మెల్యే జీవం పోస్తున్నారు. మా గ్రామంలో జనసేన నాయకులతో సమన్వయంతో వెళ్తున్నాం. ఊరుని బాగుచేసుకుంటాం. పంచాయతీ నిధులతో ఎప్పటి నుంచో మరుగున పడిన కాలువలు, అంబేద్కర్ బొమ్మ వద్ద సిసి ప్లాట్‌ఫాం వేయగలిగాం. ఈ ఐదేళ్లలో మా గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తాం. తాగునీరు, సాగునీరుపై ఆమెకు మంచి అవగాహన ఉంది. వాటిపై ఆమె నిరంతరం పనిచేస్తుంటారు. ఆమె భర్త లోకం ప్రసాద్ కూడా పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి, గ్రామాభివృద్ధిపై నిరంతరం పనిచేయడం అభినందించదగ్గ విషయం. గత పాలకులు ఈ ప్రాంతాలను అభివృద్ధిని జీరో చేశారు.

- ఇజ్జురోతు ఈశ్వరరావు, టిడిపి నాయకులు,
రెల్లివలస, పూసపాటిరేగ మండలం

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



మండలంలో రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే లోకం నాగమాధవి అభివృద్ధి చేసి చూపిస్తున్నారు. మండలాన్ని అన్నిలా విధాలా అభివద్ధి చేస్తారన్న ఉద్దేశంతోనే అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించగా, అందుకు తగ్గట్టుగా ఎమ్మెల్యే కూడా ప్రధానంగా అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దష్టి సారిస్తున్నారు. మండల అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడంలేదు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య, కాలువలు, సిసి రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రతి పేదవాడికి న్యాయం చేసేలా కృషి చేస్తాం. మండలంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తాం.

మట్టా అయ్యప్ప రెడ్డి, సర్పంచ్,
జనసేననాయకులు, గూడెపువలస. భోగాపురం

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ



నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఎమ్మెల్యేతోనే సాధ్యం. ఒకపక్క ప్రజలకు చక్కనైన సేవలందిస్తూ మరో పక్క నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పనులు జరుగుతాయి. ప్రతి గ్రామంలో తాగునీరు సక్రమంగా అందేలా కృషి చేస్తున్నారు. అలాగే గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్లు, కాలువల నిర్మాణానికి కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

- చెల్లుబోయిన నర్సింగరావు,
జనసేన పార్టీ నాయకులు, భోగాపురం మండలం

మోడల్ నియోజకవర్గంగా నిలబెడతారు



రాష్ట్రంలోనే నెల్లిమర్ల నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా నిలబెట్టాలన్నదే ఆమె తపన. అందుకే ప్రతి రోజు ఆమె ఛాంబర్‌లో గ్రామాల అభివృద్ధి, యువతకు ఉపాధి, పరిశ్రమల స్థాపనకు చర్చ జరుగుతూనే ఉంటుంది. ప్రతి ఒక్కరికీ ఎంతోకొంత ఆదాయం ఉండాలన్నదే ఆమెతో పాటు ఆమె భర్త ప్రసాద్ ఆలోచన. ఆదాయ వనరుల గురించి ఆలోచన చేస్తుంటారు. ప్రస్తుతం రహదారులపై దృష్టి పెట్టారు. చాలా కనెక్టివిటీ బిటి రోడ్లు వేస్తున్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, కాలువు నిర్మాణం పండగలా జరుగుతోంది. ఎప్పటి నుంచో మరుగున పడిన పనులు జరుగుతున్నాయి. మరో రెండు నెలల్లో ఆర్‌డబ్ల్యూఎస్ నిధులు వస్తే తాగునీరు, పారిశుధ్య సమస్య పూర్తిగా నిర్మూలిస్తాం. సాగునీరుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. మండలానికి తోటపల్లి కాలువ మంజూరుపై అధికారులతో మాట్లాడుతున్నారు. మత్స్యకారుల సమస్యలను ఆమె దృష్టిలో ఉన్నాయి. చింతపల్లి జట్టీ, పర్యాటక ప్రాంతాలపై కసరత్తు జరుగుఓంది. మా పంచాయతీలో పల్లె పండగలో భాగంగా రూ.20 లక్షలతో సిసి రోడ్లు, కాలువల నిర్మాణాలు జరిగాయి. రూ.12 లక్షలతో శ్మశాన వాటిక అభివృద్ధి చేస్తున్నాం. మరో రూ.20 లక్షలు పనులు చేయాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి పథకం అందిపుచ్చుకుంటున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలి, అవినీతి ఉండకూడదన్నదే ఆమె ఆలోచన. అందుకు అనుగుణంగా ప్రణాళికలు చేశారు.

- పతివాడ శ్రీను,
జనసేన నాయకులు,
పూసపాటిరేగ మండలం

మారనున్న కోనాడ రూపురేఖలు

ప్రజాశక్తి - పూసపాటిరేగ



ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో మా గ్రామమైన కోనాడ శతశాతం అభివృద్ధి చెందుతుంది. గత పాలకుల్లో నాయకత్వం సరిగా లేక అభివృద్ధి కుంటుపడింది. ఒకప్పుడు మా గ్రామం మండలంలోనే చాలా ప్రసిద్ధి. నాటి పాలకులు మా గ్రామాన్ని నిర్లక్ష్యం చేశారు. రక్షిత తాగునీరు ఇవ్వలేని దుస్థితికి తెచ్చారు. ఎన్నికల సమయంలోనే కోనాడ గుర్తొచ్చేది. ఎన్నికల అనంతరం హామీలు నీటి మూటలుగా మారిపోయేవి. అయితే ఎమ్మెల్యే లోకం నాగమాధవి గెలిచిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఈ ఆరు నెలల్లో రూ.20 లక్షలతో సిసి రహదారి, కాలువలు నిర్మాణాలు జరుగుతున్నాయి. మరో రూ. 40 లక్షలతో పనులు చేయనున్నాం. తాగునీటి విషయం ఎమ్మెల్యే దృష్టిలో ఉంది. త్వరలో ఆ సమస్యకు చెక్ పెట్టనున్నారు. కూటమి నేతలతో సమన్వయం చేసుకుంటూ మా గ్రామం అభివృద్ధి చెందుతోంది. జనసేన నాయకులుగా మాకు గ్రామాల్లో గౌరవం పెరిగింది. గ్రామంలో దశాబ్దాలుగా తిష్టవేసిన సమస్యలను ఎమ్మెల్యే ద్వారా పరిష్కారం అవుతాయన్న నమ్మకం మాకుంది. గత పాలకులకు, ఎమ్మెల్యే లోకం నాగమాధవికి చాలా తేడా చూస్తున్నాం. ఎవరైనా నేరుగా వెళ్లి ఎమ్మెల్యేకు సమస్య వివరించుకునే అవకాశం ఉంది. మా గ్రామంలో ఉన్న పురాతన దేవాలయాన్ని ఎమ్మెల్యే హయాంలోనే పునర్నిర్మిస్తాం. దానికి కావాల్సిన నిధులన్నీ సిద్ధంగా ఉన్నాయి. ఎమ్మెల్యే మాధవి చేస్తున్న ప్రతి అభివృద్ధిలో ఆమె భర్త లోకం ప్రసాద్ ముద్ర కచ్చితంగా ఉంటుంది. ఇలాంటి నాయకులనే ప్రజలు కోరుకుంటారు. ఆమె పాలనలో మేము నాయకులుగా ఉండడం సంతోషంగా ఉంది.


- విజ్జపు కిరణ్‌కుమార్,
జనసేన నాయకులు,
కోనాడ, పూసపాటిరేగ మండలం

నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పుట్టినరోజు ప్రత్యేక సంచిక

ప్రజాశక్తి

ఎమ్మెల్యే లోకం నాగమాధవి చిత్రమాలిక



జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో ఎమ్మెల్యే నాగమాధవి , ప్రసాద్ దంపతులు


మంత్రి కందుల దుర్గేష్‌తో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, శ్రీనురాజు



వెంకటేశ్వరస్వామి సేవలో ఎమ్మెల్యే నాగమాధవి


కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి




మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌తో ఎమ్మెల్యే మాధవి


గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవి



ఎమ్మెల్యేకు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవి


ఎమ్మెల్యే దంపతులను సత్కరించి, జ్ఞాపికను అందజేస్తున్న జనసేన నాయకులు


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవి


జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు



స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మాధవి


రామతీర్థంలో రాట వేస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి


పింఛను కానుక అందజేస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి


జనసేనలో చేరిన వారితో ఎమ్మెల్యే లోకం నాగమాధవి

అభివృద్ధి కొత్తపుంతలు


- రూ.2 కోట్లతో రామతీర్థం గిరి ప్రదర్శన రహదారి నిర్మాణం
- మత్స్యకార గ్రామమైన చోడిపిల్లిపేటకు తారురోడ్డు
- పల్లె పండగ పనులతో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు

ప్రజాశక్తి - భోగాపురం

నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే లోకం మాధవి ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా పల్లె పండగ పనుల్లో భాగంగా గ్రామాల్లో అనేక నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం నియోజకర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు రూ.70కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుండడం విశేషం. ఇందులో కొన్ని పనులు జరుగుతుండగా మరికొన్ని పనులకు ప్రతిపాదనల దశలో ఉన్నాయి. ముఖ్యంగా ఉపాధిహామీ పథకంలో భాగంగా రామతీర్థం గిరి ప్రదర్శనకు సంబంధించిన రహదారి పనులు మమ్మరంగా జరుగుతున్నాయి. దీనికి రూ.2 కోట్లు కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నారు. 3.7 కిలో మీటర్లు పొడవున 3.5 మీటర్లు వెడల్పుతో కొండ చుట్టూ ఈ పనులు జరుగుతున్నాయి. గతంలో రామతీర్థం గిరి ప్రదక్షిణ చేయాలంటే సరైన రహదారి లేక తుప్పల్లో నుంచి వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేది. అలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ రహదారి పనులు ప్రారంభించారు. ఈ పనులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. భోగాపురం మండలంలోని తీరప్రాంతమైన ముక్కాం పంచాయతీ చోడిపిల్లిపేటకు వెళ్ళేందుకు సరైన రహదారి లేక దశాబ్ధాల నుంచి ఆ గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై కూడా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. దీనిని కూడా ఇటీవలి పల్లె పండగ పనుల్లో భాగంగా ఈ రహదారిని మంజూరు చేశారు. పెదకొండ్రాజుపాలెం నుంచి చోడిపిల్లిపేట వరకు తారు రోడ్డు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. దీంతో చోడిపిల్లిపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రామతీర్థం కొండ చుట్టూ జరుగుతున్న గిరిప్రదర్శన రహదారి పనులు



అభివృద్ధి పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

గ్రామాల్లో జోరుగా పల్లె పండగ పనులు

గ్రామాల్లో పల్లె పండగ పనులు కూడా మమ్మరంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా సిమెంటు రోడ్లు, కాలువల పనులు జరుగుతున్నాయి. కోట్ల రూపాయలుతో తారు రోడ్డు పనులు జరుగుతుండడంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో పనులు జరుగుతున్నాయని అంటున్నారు. పనులు నాణ్యతపై కూడా ఎమ్మెల్యే దృష్టి సారించడం విశేషం. నాణ్యతతో కూడిన పనులు చేస్తే ప్రజలు కలకాలం మనల్ని గుర్తించుకుంటారని గుత్తేదారులకు చెబుతున్నారు. మరోపక్క నాణ్యతను కూడా పరిశీలించిన తరువాతే ప్రభుత్వం బిల్లులు ఇచ్చేందుకు సిద్ధమైంది. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న కృషి పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పెదకొండ్రాజుపాలెం గ్రామంలో వేసిన సిమెంటు రోడ్డు

ఎయిర్‌పోర్టు బాధిత రైతులను ఆదుకుంటాం



విమానాశ్రయం నిర్మాణంలో భాగంగా భూమిలిచ్చి పరిహారమందని రైతులను ఆదుకునేందుకు ప్రయత్నిస్తాం. నిర్మాణంలో భూములు కోల్పోయి పరిహారమందక ఇబ్బందిపడుతున్న రైతు వ్యవహారాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు ఎమ్మెల్యే లోకం నాగమాధవి దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లాం. వారిద్దరూ దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అలాగే దీనిపై జిల్లా అధికార యంత్రాంగం కూడా దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి కోసం భూములు కేటాయించిన రైతులను ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదు. అలాగే విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం రెవెన్యూలో నిర్మించబోయే ఒబెరాయ్ హొటల్ కోసం దిబ్బలపాలెం రైతుల భూములను రహదారి కోసం తీసుకోవడం సరికాదు. ఇప్పటికే ఈ రైతుల భూములను విమానాశ్రయం నిర్మాణం కోసం తీసుకొని పరిహారం ఇవ్వకపోవడంతో న్యాయస్థానంలో పరిహారం కోసం కేసులు వేసి కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. మళ్లీ ఇప్పుడు అదే రైతుల భూములను రహదారి కోసం సేకరించడం దారుణం. అంతగా ఒబెరాయ్ హొటల్‌కు రహదారి కావాలంటే బీచ్ కారిడార్ రోడ్డు నిర్మిస్తే సరిపోతుంది. అంతేకానీ రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరం. ఈ సమస్యను ఎమ్మెల్యే లోకం మాధవి, జనసేన నాయకులు లోకం ప్రసాద్‌తో కలిసి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లాం. ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో చక్కనైన పాలన జరుగుతుంది. అందుకే నియోజకవర్గంలో చాలామంది వైసిపిని వీడి జనసేనలో చేరుతున్నారు. అలాగే పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంతో కలిసి సత్తా చాటుతాం.

- కాకర్లపూడి శ్రీనివాసరాజు,
జనసేన పార్టీ సీనియర్ నాయకులు,
భోగాపురం మండలం

రూ.9 కోట్లతో అభివృద్ధి



మండల కేంద్రంలోని ఎన్నడూ లేని విదంగా రూ.9కోట్లతో ఎమ్మెల్యే నాగమాదవి హాయాంలో అభివృద్ధి జరగనుంది. ఎన్నో ఏళ్లగా.. ఎవ్వరూ చేయలేని హైవే కాలవ నిర్మాణం, సర్వీసు రోడ్లు పనులు త్వరలో ప్రారంభమవుతాయి. ఈ కాలువతో పూసపాటిరేగలో మరుగునీరు సమస్య తీరనుంది. పల్లె పండగలో భాగంగా చాకలిపేట మరుగునీరు పోయేందుకు రూ.45 లక్షలు మంజూరు చేశారు. అయితే కాలువకు అడ్డంగా జిరాయితీ భూములు ఉండడంతో వాటిని ఆపేసాం. ఆ మరుగునీటిని తరలించేందుకు రూ.కోటితో కాలువ వేరొక వైపు మరలించేలా చర్యలు తీసుకున్నారు. సిసి రోడ్లు, కాలువలకు మూడో విడతలో రూ.30 లక్షలు మంజూరు చేసారు. పనులు ప్రారంభిస్తున్నాం. మార్చిలో చాకిరేవు కోనేరు నుండి పేరాపురం రోడ్డుకు, గొల్లపేట నుండి కొవ్వాడకు బిటి రోడ్లును వేయనున్నాం. ఇవి ప్రజలతో పాటు రైతులకు, పరిశ్రమలకు వెళ్లేవారికి చాలా ఉపయోగం. అభివృద్ధే ధ్యేయంగా ఆమె పనిచేస్తున్నారు. గత పాలకులును చూసాం. కానీ ఇలాగ ప్రజలకోసం నిత్యం శ్రమించే ఎమ్మెల్యేను ఈమెనే చూస్తున్నాం. ఇలాంటి వారిని ప్రజలు గుర్తు పెట్టుకుంటారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఎమ్మెల్యేతో పాటు ఆమె భర్త లోకం ప్రసాద్ నిరంతరం పనిచేస్తున్నారు. ప్రతి పల్లె, పల్లెలోని సమస్యలు గుర్తించిన ఎమ్మెల్యే ఈమె. మాగ్రామంలో తాగునీరు, సాగునీరుపై ఆమె దృష్టి పెట్టారు. ఆ సమస్యలు పరిష్కారం జరిగితే పల్లెలు పట్టుగొమ్మలుగా మారిపోతాయి. ఆరు నెలల పాలన భేష్‌గా ఉంది.

- మహంతి శివ,
జనసేన నాయకులు, పూసపాటిరేగ మండలం

సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చారు



ప్రజలకు సేవ చేసేందుకే నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి రాజకీయాల్లోకి వచ్చారు. ఇలాంటి రాజకీయ నాయకురాలను దగ్గరగా చూడడం మా అదృష్టంగా భావిస్తున్నాం. 24 గంటలు అభిదవృద్దే ద్యేయంగా ఆమెతో పాటు ఆమె భర్త లోకం ప్రసాద్ తపిస్తుంటారు. ఈ నియోజకవర్గానికి ఏదో చేయాలన్న తపన వారిలో మాకు కనిపిస్తుంది. చాలా మంది నాయకులను చూసాం. కానీ ఈ ఎమ్మెల్యే తపన ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రతి వ్యక్తికి, ప్రతి ఇంటికి కొంత ఆదాయం ఉండాలన్న ప్రణాళికతో ముందుకు వెలుతున్నారు. ప్రతి పల్లెలో అభివృద్ధి పండగ చేసుకోవాల్నదే వారి ఉద్దేశం. రాజకీయాలంటే పదవులు అనుభవించడం కాదు ప్రజా సేవ అన్నది వారి ఉద్దేశం. నియోజకవర్గంలో ప్రతి మారుమూల ప్రాంతం ఎమ్మెల్యేకి అవగాహన ఉంది. అక్కడ ప్రజలు, వారి సమస్యలు ఆమె దగ్గర పెద్దలిస్టే ఉంది. ఎలా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నదే నిరంతరం వారి ఆలోచన. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని లక్ష్యంతో ఉన్నారు. సాగునీటి కోసం పెద్దలతో మాట్లాడుతున్నారు. మా గ్రామంలో జరుగుతున్న పనులపై ప్రతి నిత్యం ఆరా తీస్తున్నారు. నాణ్యమైన నిర్మాణాలు జరగాలని ప్రతి రోజు అధికార్లతో మాట్లాడుతారు. సమస్య చెప్పగానే నోట్ చేసుకొని పరిష్కారం చేసే వరకూ దానిపై పనిచేస్తారు. మంచి విద్యావంతురాలు ఎమ్మెల్యేగా ఉంటే అభివృద్ధిపై ఎలా ఆలోచన చేస్తారో మాకు అర్ధమవుతోంది. మండలంలోని మత్స్యకారలపై ప్రత్యేక దృష్టి ఉంది. చింతపల్లి జట్టీపై అధికార్లతో చర్చిస్తున్నారు. నియోజకవర్గంలో పర్యాటక పాయింట్స్ గురించి కూడా ఆలోచన చేస్తున్నారు. ప్రతి గ్రామంలో చాల మందిని ఆమె పేరుపెట్టి పిలవడం మాకు ఆశ్చర్యం వేస్తుంది. రాబోయే ఆరు నెలల్లో నియోజకవర్గంలో జనసేన మరింత పటిష్టంగా మార్చేయబోతున్నారు. పల్లె పండగలో రూ. 10 లక్షలతో సిసి రోడ్లు వేసాం. ఆర్‌డబ్ల్యూఎస్‌లో మరో రూ.18 లక్షలు ఇచ్చారు. రూ.1.80 కోట్లతో ఎన్‌హెచ్ 16 గొల్లపేట నుండి బిటి రోడ్ మంజూరు చేశారు. రూ.10 లక్షలతో పాఠశాల ప్రహరీ, మూడో విడతలో రూ.2 కోట్లుతో అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించాం. మా గ్రామానికి రూ. 15 కోట్లయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కొవ్వాడ నుండి వెంపడాం బిటి రోడ్, కొవ్వాడ నుండి తాళ్ళపేట బిటి రోడ్, గోవిందపురం రోడ్ నుండి కొవ్వాడ బిటిరోడ్, కొవ్వాడ నుండి గొల్లపేటకు బిటి రోడ్, కొవ్వాడ నుండి సిహెచ్ అగ్రహారం బిటి రోడ్డు వేయనున్నాం. ఎన్నడూ లేనంతగా మాగ్రామం అభివృద్ధి జరుగుతోంది. ఎమ్మెల్యేకి మా గ్రామస్థులంతా కృతజ్ఞతగా ఉంటాం

- కోట్ల రఘు, సర్పంచి, కొవ్వాడ అగ్రహారం,
పూసపాటిరేగ మండలం

ఎమ్మెల్యే సహకారంతో మండల అభివృద్ధి



ఎమ్మెల్యే లోకం నాగమాధవి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తాం. ఎమ్మెల్యే సహకారంతో సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నిస్తాం. మేజర్ పంచాయతీలో బట్టి కాలువ సమస్యపై కూడా దృష్టి సారిస్తాం. అందరికీ అందుబాటులో ఉండేలా కళ్యాణ మండపం నిర్మించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారు. భోగాపురం మేజర్ పంచాయతీలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. మేజర్ పంచాయతీకి శాశ్వత ఇఒ లేకపోవడంతో కొంత ఇబ్బంది ఉంది. దీనిపైన కూడా దృష్టి సారించి శాశ్వత ఇఒను నియమించేలా ఎమ్మెల్యే సహకారంతో ప్రయత్నిస్తాం. అలాగే శివారు గ్రామాలకు రహదారులు, రోడ్లు నిర్మిస్తాం.

- పల్లంట్ల జగదీష్,
జనసేన నాయకులు, భోగాపురం

స్వచ్ఛమైన పాలన అందుతోంది



ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో స్వచ్ఛమైన పాలన జరుగుతోంది. గత పాలనను చూసాం. ఎవరికో కొంత మందికి లాభదాయకంగా ఉండేది. కానీ ఈ ఎమ్మెల్యే దగ్గర ఎవ్వరైనా ఒక్కటే. తప్పు చేస్తే సొంత కార్యకర్త, నాయకుడునైనా పట్టించుకోరు. ఈమె వచ్చిన తరువాత ముఖ్యంగా లంచం తగ్గింది. జనసేన అదినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి. ఇలాంటి నాయకురాలకు మన ప్రాంత ప్రజలు అండగా ఉండాలి. ప్రతి గ్రామంలో అభివృద్ధి చెందాలన్నదే ఆమె కోరిక. అందుకే పల్లె పండగలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైన్లు అవుతున్నాయి. గ్రామీణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తాగునీరు, సాగునీరుపై ఆమెకు పూర్తిగా అవగాహన ఉంది. వాటిపైన కసరత్తు చేస్తున్నారు. మా గ్రామంలో దశాబ్దాలుగా మరుగున పడిపోయిన మాదవయ్యపేటకు రూ.1.20 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణం జరుగుతోంది. ఊర చెరవుకు 300 మీటర్లు సేఫ్టీవాల్ నిర్మాణం చేస్తాం. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను చెప్పుకునే అవకాశం ఈ ఎమ్మెల్యే దగ్గర మాత్రమే అవకాశం. కూటమి ధర్మాన్ని పాటిస్తూ, పార్టీలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి చేయడం అభినందించదగ్గ విషయం. మనం ఏ సమస్య ఆమెకు చెప్పకపోయినా ఆమెకు గ్రామాలపై అవగాహన ఉంది. ఈ సమస్య మీ ఊరులో ఉందికదా అని అడిగేటంతగా ఆమె ఉన్నారు. ఆరు నెలల పాలనలో అద్భుతం అనిచెప్పాలి. ఏ నాయకుడు ఏంటి, ఏ కార్యకర్త ఏంటి అన్నది ఆమె దగ్గర రికార్డ్ ఉంటుంది. ఎవరైనా న్యాయంగా ఉండాల్సిందే. అభివృద్దే ధ్యేయంగా పాలన జరుగుతోంది.

- నక్కాన రమణ, జనసేన మండల నాయకులు,
కందివలస, పూసపాటిరేగ మండలం

పర్యాటక అభివృద్ధికి అడుగులు

- బీచ్ కారిడార్ రోడ్డు, విమానాశ్రయంతో తీర ప్రాంత అభివృద్ధి
- జిల్లాలో 28 కిలోమీటర్లు విస్తరించి ఉన్న సముద్ర తీరం
- పూసపాటిరేగ, భోగాపురం తీరంలో పలు ప్రాజెక్టులు
- ప్రత్యేక దృష్టిసారిస్తున్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

ప్రజాశక్తి-భోగాపురం

జిల్లాలోని ఉన్న భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో విస్తరించి ఉన్న సముద్ర తీరప్రాంతం పర్యాటక రంగానికి అనువుగా మారనుంది. భోగాపురం మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తుండడంతో పర్యాటక రంగానికి మరింత అనుకూలంగా మారింది. అంతేకాక ఇప్పటికే బీచ్ కారిడార్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీంతో భారీ హోటళ్లు కూడా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్మించేందుకు ప్రభుత్వం భూములను కూడా కేటాయించిన విషయం తెలిసిందే. ఈ తీర ప్రాంత అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. జిల్లాలోని ఈ రెండు మండలాల్లో సుమారు 28కిలో మీటర్లు పొడవున తీరం విస్తరించి ఉంది. భోగాపురం విమానాశ్రయాన్ని సుమారు 2200 ఎకరాల్లో నిర్మిస్తున్న విషయం తెలిసేందే. ఇప్పటికే ఈ పనులు చురుకుగా సాగుతున్నాయి. వచ్చే ఏడాదిన్నర లోపు ఎయిర్‌పోర్టును పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఈ ప్రాంతమంతా పర్యాటకంగాని అనువుగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు ఇటీవల విశాఖపట్నంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఒక సమ్మిట్‌ను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే విషయంలో చాలా మంది పారిశ్రామిక వేత్తలతో పాటు ఎమ్మెల్యే లోకం మాధవి, జనసేన నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు కూడా పాల్గొనడం విశేషం.



చింతపల్లి తీరంలో జెట్టీ

విశాల సముద్ర తీరం

భోగాపురం మండలంలోని చేపల కంచేరు గ్రామం నుంచి అటు పూసపాటిరేగ మండలం చింతపల్లి వరకు విశాలమైన తీరప్రాంతం ఉంది. చింతపల్లిలో ఇప్పటికే పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది. ఈ తీరానికి జిల్లాలోని నలుమూలల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. కార్తికమాసంలో ఇక్కడకు పుణ్యస్నానాలకు కూడా ఎక్కువమంది వస్తుంటారు. అలాగే ఇక్కడ కాటేజీలు కూడా పర్యాటకుల కోసం గతంలో నిర్మించారు. అవి పూర్తికాకపోవడంతో తాజాగా వాటిని పూర్తి చేసి పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. చేపలకంచేరు తీరం కూడా పర్యాటక రంగానికి అనువుగా ఉంటుందని పలువురు అంటున్నారు. ఇక్కడ కూడా భీమిలి మాదిరి తీరమంతా రాళ్ళతో అందంగా ఉంటు ంది. ఇక్కడ కూడా పర్యాటకంగా అభివృద్ధి చేస్తే పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశముంది. దీనికి ఆనుకొని ఇక్కడే విశాఖ జిల్లా భీమిలి మండలం అన్నవరం రెవెన్యూలో భోగాపురం మండలం సరిహద్దులో ఒబరాయ్ హోటల్ నిర్మిస్తున్నారు. అందుకు చేపలకంచేరు తీరంలో కూడా బీచ్‌ను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు.

బీచ్ కారిడార్‌తో మారనున్న ముఖచిత్రం

విశాఖ నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు బీచ్ కారిడార్ రోడ్డును నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదించారు. విశాఖ ఆర్‌కె బీచ్ నుంచి భీమిలి బీచ్ మీదుగా భోగాపురం వరకు సముద్రం పక్క నుంచి రహదారి నిర్మించ నున్నారు. దీనికి ఆనుకొని పెద్ద పెద్ద హోటళ్ళ, రిసార్టులు ఏర్పాటు కానున్నాయి. ఇదే జరిగితే పర్యాటకంగా మరింత ఊపందు కోనుంది. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందర్ని అకట్టుకొని, వివిధ ఆటలు, పాటలు ఉండేలా తీరంలో ఏర్పాట్లు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నారు. ఈనేపథ్యంలో తీరంలో పలుచోట్ల రిసార్ట్‌లు, బీచ్‌లు వచ్చే అవకాశం ఉంది.



చేపలకంచేరు వద్ద విశాలంగా ఉన్న సముద్ర తీరం

ప్రతీ పల్లె అభివృద్ధే లక్ష్యం



ప్రతి పల్లె అభివృద్ధి చెందాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యంగా పని చేస్తున్నారు. నియోజకవర్గం లోని ప్రతి పల్లెలో సమస్యలు ఆమెకు తెలుసు. తాగునీరు, సాగునీరు, కాలువలు, రహదార్లు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నారు. ఆ తరువాత ఉపాది ఎలా అన్నది ఆలోచనలో ఉన్నారు. ముందు మనుషులు బ్రతకడానికి కావాల్సిన పరిస్థితిలను మెరుగుపరుస్తున్నారు. ఆమె ఎన్నికల్లో ప్రతిపల్లె తిరిగారు. ప్రతి ఇంటిని చూశారు. ఆమెకు సమస్యలు చెప్పనవసరం లేదు. మా కన్నా ముందు ఆమే మీ ఊరు సమస్య ఇది కదా అని మమ్మల్ని అడుగుతుంటారు. ఆ సమస్య పరిష్కారానికి ప్రణాళికతో ముందుకు వెలుతున్నారు. ఇలాంటి రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేను ఇదే మొదటి సారిగా చూస్తున్నాం. ఇంతలా దిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటారా అని అనిపిస్తుంటుంది. ఆమె ఎమ్మెల్యేగా గెలవడం ఈ నియోజకవర్గం అదృష్టమనే చెప్పాలి. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని చెప్పక తప్పదు. మా ఊర్లో దశాబ్దాలుగా వేయలేని రోడ్లు వేసుకోగలిగాం. పల్లె పండగ పనుల్లో మా గ్రామానికి రూ.17 లక్షలు పనులు చేసాం. సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం జరిగాయి. కాలువలు కడుతున్నాం. ఆమె ఆరునెలల పాలన అద్భుతమనే చెప్పాలి. మాపై ఆమె చూపిన ఆప్యాయత మరువలేనిది. మా గ్రామంలో టమాటా ప్రాసెసింగ్ యూనిట్ పెట్టి సుమారుగా 1000 మంది వరకూ ఉపాది కల్పించే ఆలోచనలో ఉన్నారు. మా గ్రామ సమీపంలో ఉన్న చెరువును అమృత సరోవర్‌లో భాగంగా మోడల్ చెరువుగా చేయడదానికి ఆలోచన చేస్తున్నారు. ఆమె ఎన్నికల్లో చెప్పిన ప్రతి విషయం ఆమెకు గుర్తున్నాయి. ఖచ్చితంగా చేస్తారు. లోకం ప్రసాద్ ప్రతి నిత్యం అభివృద్ధి, యుతకు ఉపాధి అన్న ఆలోచనలో ఉంటారు. అది మాకు చాల ఆశ్చర్యం వేస్తుంది.

కొలచిన రమేష్, జనసేన నాయకులు, పేరాపురం, పూసపాటిరేగ మండలం.

కోట్లాది రూపాయలతో అభివృద్ధి



మండలంలో గత నెలల్లో ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో బిటి, సిసి రోడ్లు, డ్రెయిన్లు, గోకులం షెడ్లు, పాఠశాల ప్రహరీల నిర్మాణాలు సాగుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ప్రతి పల్లెలో రోడ్లు, కాలువల నిర్మాణం చేపడుతున్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు. ఇటీవల మండలంలోని మొత్తం ఆర్అండ్‌బి రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. చింతపల్లిలో మోడల్ రెసిడెన్స్ స్కూల్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే అక్కడ ఏడు ఎకరాల స్థలం కూడా చూశాం. త్వరలో కార్య రూపం దాల్చుతుంది. ప్రతి వ్యక్తికీ ఆదాయం ఉండాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే భర్త లోకం ప్రసాద్ ఉన్నారు. మండలంలో చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు ఆలోచనలో ఉన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలే కాదు.., సాధారణ ప్రజలు కూడా ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి తమ సమస్యను చెప్పుకోవచ్చు. ఆమె దగ్గర అందరికి సమ న్యాయం దొరుకుతుంది. తప్పు చేస్తే సొంత కార్యకర్త యినా ఒప్పు కోరు. న్యాయం, చట్టం ఎవరికైనా ఒక్కటే అంటారు. ఎమ్మెల్యేగా నాగమాధవి వచ్చిన తరువాత లంచగొండి తనం తగ్గింది. గతంలో పేదలు తమ పనుల కోసం చాలా ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు లంచం అనేది ఆమె దృష్టికి వస్తే చాలా సీరియస్‌గా ఉంటారు. ఎమ్మెల్యే పేరు చెప్పి ఎవరైనా వసూలు చేస్తే ఆమె దృష్టికి తేవాలని బహిరంగంగా పిలుపునిచ్చారు. ఆమె పేదల పక్షపాతి. ప్రతి పేదోడు ఆర్థికంగా స్థిరపడాలంటారు. అందుకే పాడి పరిశ్రమకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలంటారు. పేదలు కూడా దాన్ని సద్వి నియోగం చేసుకోవచ్చంటారు. కోళ్ల పెంపకంపై ఆమె ఎక్కువ శ్రద్ధ చూపమంటారు. ఆదాయ మార్గాలు ప్రజలు తెలుసుకోవాలంటారు. అందుకే ఎమ్మెల్యే లోకం మాధవి పాలన బేష్.. అని అందరూ అంటారు.

- గుడివాడ జమరాజు, జనసేన పూసపాటిరేగ మండల కోఆర్డినేటర్

గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారు



మారు మూల గ్రామీణ ప్రాంతాల సైతం అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవిలో చూస్తున్నాం. మాది మారుమూల గ్రామమే. మా గ్రామంలో ప్రతి వీధి ఆమె దృష్టిలో ఉంది. ఆమె గెలిచిన తరువాత మా ప్రాంతం, మా గ్రామంలో తాగునీరు, సాగునీరుపై అడిగి తెలుసుకున్నారు. ముందు గ్రామంలో రహదార్లు, కాలువలు ఉండాలన్నారు. దానికి ఎంత కావాలో చెప్పు ఇస్తామన్నారు. పల్లె పండగలో భాగంగా మా ఊరుకు రోడ్లు, కాలువలు మంజూరైతే కొంతమంది రాజకీయ లబ్ధికోసం అడ్డుకున్నారు. అందుకే చేయలేకపోయాం. రహదారి అడ్డులన్నీ తొలగిపోయాయి. మూడో విడతలో ఎంత కావాలో అంత ఇస్తామన్నారు. ఇటు వంటి ఎమ్మెల్యేని నేను ఇంత వరకూ చూడ లేదు. ఆమెతో మాట్లాడుతున్నప్పుడు చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. మారుమూల గ్రామం గురించి ఇంతగా పట్టించుకుంటారా అనిపిస్తుంది. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఆమె అభివృద్ధి వైపు ప్రయణిస్తున్నారు. ఆమెతో పాటు భర్త లోకం ప్రసాద్ అభివృద్ధి కోసం తపిస్తుం టారు. త్వరలో తాగునీటి సమస్య కూడా చెక్ పెడతాం. మా పంచాయతీలో చాలా ప్రభుత్వ భూమి ఉంది. చిన్న చిన్న పరిశ్రమలు పెడితే మా ప్రజలకు ఉపాధి దొరుకుతోందని ఆమెతో చెప్పాను.

- వందనాల అప్పలరాజు, జనసేన నాయకులు, కొల్లాయివలస. పూసపాటిరేగ మండలం

గత పాలకులకు, ఎమ్మెల్యేకు తేడా ఉంది



గత పాలకులకు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవికి చాలా తేడా ఉంది. ఎందుకంటే వారంతా ఎన్నికలు ముందు, ఎన్నికలు తరువాత రాజకీయం చేశారు. ఈమె మాత్రం ఎన్నికలు తర్వాత నాయకులకు గ్రామాభివృద్ధే ద్యేయంగా ఉండాలని చెబుతారు. ఈ ఆరు నెలల కాలంలో గ్రామాభివృద్ధి జరిగిందని చెప్పగలం. ఎందుకంటే ఏ ఊరువెల్లినా కాలువలు, రోడ్డుల నిర్మాణాలు జరుగుతున్నాయి. గత పాలకులు ఈ అభివృద్ధిని మరిచారు. మా గ్రామంలో పల్లెపండగలో భాగంగా రూ.25 లక్షల రోడ్లు, డ్రైన్లు వేసాం. ఎన్నడూ చేయని పనులు మా గ్రామంలో జరిగాయి. మూడో విడతగా కూడా సిసి రోడ్లు, కాలువలు చేయనున్నాం. కూటమి నేతలతో కలసి సమన్వయంగా వెలుతున్నాం. తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే దృష్టిలో పెట్టాం. చంపావతి నదీ జలాలు వస్తే చాల ఉపయోగంగా ఉంటుంది. కనిమెట్ట దగ్గర సులబ కాంప్లేక్స్ కడితే బాగుంటుంది. ఇళ్ల వద్ద మరుగుదొడ్లు కట్టుకునేందుకు స్థలాలు లేవు. సులభ కాంప్లేక్స్ లేక రోడ్లన్నీ అపారిశుద్యంగా మారిపోతున్నాయి. ఈ మద్య కాలంలో ఎన్నడూ లేని విదంగా కరప్సన్ తగ్గింది. గతంతో పోల్చికుంటే చాలా వారకూ నివారణ జరిగింది. ఎమ్మెల్యే మాదవమ్మ, ఆమె భర్త ప్రసాద్ ప్రతి క్షణం అభివృద్ధి కోసం ఆలోచన చేస్తారు. ప్రతి ఒక్కరూ తన కాలపై నిలబడాలంటారు. చిన్న చిన్న స్మాల్ స్కేర్ ఇండస్ట్రీ పెట్టుకోవాలని సూచిస్తున్నారు. పార్టీలు, కులాలు కతీతంగా పాలన జరుగుతోంది. ఇలాంటి నాయకులు మాకు ఆదర్శం. గ్రామాల్లో చాలా మందిని ఆమె పేరు పెట్టి పిలుస్తారు. అదే ఆమెను ప్రజలతో కనెక్ట్ చేసింది. మంచి పాలన అందిస్తున్నారు. ఆమె ద్వారా భవిష్యత్తులో మా గ్రామం అభివృద్ధి పదంలో నడుస్తుంది.

-జలపారి శ్రీనువాసరావు, జనసేన నాయకులు, కనిమెట్ట, పూసపాటిరేగ మండలం

అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే



ఎమ్మెల్యే లోకం నాగమాధవి అభివృద్ధికి చిరునామా అని ఎవరిని అడిగినా చెబుతారు. ఎందుకంటే ఎన్నడూ లేని అభివృద్ధి గ్రామాల్లో పల్లె పండగ ద్వారా జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా పల్లెలో పండగ వాతావారణం. ప్రతి ఊర్లో కాలువులు, రోడ్లు వేస్తున్నారు. గత పాలకులు ఇలాంటి అభివృద్ధిపై ఎప్పుడూ ఆలోచన చేయలేదు. మా గ్రామంలో కాలనీ కట్టి 25 సంవత్సరాలు అవుతోంది. అక్కడ రహదారి వేయాలన్న ఆలోచన ఒక్క నేతకు రాలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి సారిగా అక్కడే రోడ్డు ప్రారంభించారు. పల్లె పండగలో గ్రామంలో రూ.25 లక్షలతో పనులు జరుగుతు న్నాయి. మమ్మల్ని ముందుండి నడిపిస్తుండంలో ఎమ్మెల్యే, ఆమె భర్త ప్రసాద్ నిరంతరం ఆలోచన చేస్తారు. సాదారణ కార్యకర్తలను నాయకులు స్ధానంలో కూర్చొబెట్టి మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు. గ్రామంలో అందరికి ఉపాధి ఉండాలన్నదే వారి ఆలోచేన. ఆ విదంగానే ప్రతి నిత్యం మాతో మాట్లాడుతారు. ఎవరి సమస్య అయినా విని పరిష్కార మార్గం చెబుతారు. మా సమస్యలు విని వెంటనే పరిష్కరిస్తారు. గత ప్రభుత్వాలతో పోల్చితే ఈ పాలన చాల బాగుంది. పల్లెల్లో పండగ వాతావరనం కనిపిస్తుంది. ఎక్కడ ఏ గ్రామం చూసినా రహదార్లు, కాలువు, గోశాలలు నిర్మాణాలు జరుగుతున్నాయి. చాలా ఏళ్ల తరువాత మరుగు కాలువు నిర్మాణం జరగడం ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. గత పాలకు హామీలే తప్పా గెలిచిన తర్వాత మరిచిపోయారు. అందరం కలసి గ్రామాభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే చెబుతారు. ఆరు నెలలు పాలన బేష్‌గా ఉంది.

- లంకలపల్లి గొల్లారావు, జనసేన నాయకులు, అల్లాడపాలెం, పూసపాటిరేగ మండలం



అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి



గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే నాగమాధవి పని చేస్తు న్నారు. ప్రధానంగా మౌలిక సదు పాయాలైన తాగు నీరు, రహదారులు, కాలువలపై దృష్టి పెట్టారు. పల్లె పండగలో భాగంగా గ్రామాలకు రహదారులు మంజూరు చేశారు. మా గ్రామానికి ఐదు పనుల వరకు మంజూరు చేశారు. ఇప్పటికే మూడు పనులు పూర్తయ్యాయి. కార్యకర్తలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. సాధారణ ప్రజలతో ఆమె ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసు కుంటున్నారు.

- దిండి రామారావు, జనసేన సీనియర్ నాయకులు, జొన్నాడ , డెంకాడ మండలం



అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే కృషి



నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే నాగమాధవి కృషి చేస్తున్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. డెంకాడ మండలానికి పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు రూ.5కోట్లు వరకు మంజూరు చేశారు. ఇప్పటికే రూ.2కోట్లతో పనులు పూర్తయ్యాయి. మిగతా పనులు త్వరలో పూర్తవుతాయి. నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మమేకమై సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నాయకులు లోకం ప్రసాద్ కూడా సమస్యలపై దృష్టి పెడుతున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో యువత, మహిళలు స్వయం సవృద్ధి సాధించేందుకు అవసరమైన చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రధాన ధ్యేయం. ఆ దిశగా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయితే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉంది. నియోజకవర్గం పర్యాటకంగా కూడా చాలా అభివృద్ధి జరగనుంది. ఇందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టారు.

- బంటుపల్లి వెంకట వాసుదేవరావు
ఎంపిపి, డెంకాడ

రాజకీయానికి అర్థం మార్చారు



రాజకీయాలకు అర్థం మార్చేసారు నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి. రాజకీయాలంటే రాజసం కాదు ప్రజలు సేవ అని తెలియజెప్పేలా పాలన ఉంది. ఆమె ద్వారా మా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్న నమ్మకంతో పార్టీలోకి వచ్చాం. 100 శాతం గ్రామాభివృద్ధి జరుగుతోంది. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన నేను గత పాలకులను చూసాం. కానీ నిత్యం ప్రజల కోసం శ్రమించే ఎమ్మెల్యే దంపతులను చూస్తున్నాం. పల్లెపండగలో రూ.25 లక్షలతో కాలువులు, రోడ్డు వేశాం. మూడో విడతగా మరో రూ.60లక్షలు వర్కులు చేయనున్నాం. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మా గ్రామంలో కూటమి నేతలమంతా కలసి కట్టుగా గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నాం. ఎన్నికలప్పుడే పార్టీలు ఉండాలన్న ఆమె చెప్పిందే వేదంగా పనిచేసుకుపోతున్నాం. మా గ్రామం నుండి చౌడువాడకు బిటి రోడ్డు వేయాల్సి ఉంది. ఈ విషయంపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈమె గెలవడం మా అదృష్టంగా బావిస్తున్నాం. రాజకీయాలంటే పదవులు కాదు పనిచేయాలంటారు. వారిని చూసి మేము చాలా నేర్చుకుంటున్నాం. అందరికి పని ఉండాలన్నదే ఆమె లక్ష్యం. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఆమెకు అన్నీ తెలుసు. మనం ఏమీ చెప్పనవసరం లేదు. ఎవరిని ఎలా గౌరవించాలో ఎలా ముందుకు తీసుకువెల్లాలో వారికి తెలుసు. మేమంతా ఆమె నాయకత్వంలో సంతోషంగా ఉన్నాం. ప్రజలకు ఏదైనా చేయగలం అన్న భరోసా మాకు ఉంది. గ్రామాభివృద్ధి చేసుకుంటాం

రౌతు ఉపేంద్ర,
పాలవలస చానల్ నీటి సంఘం చైర్మన్,
లంకలపల్లి పాలెం, పూసపాటిరేగ మండలం

మా గ్రామానికి మహర్దశ



ఎమ్మెల్యేగా లోకం నాగమాధవి గెలవడం మా గ్రామానికి మహర్దశ పట్టిందని చెప్పాలి. ఎందుకంటే ఎన్నడూ లేనంతగా కోటి రూపాయలు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పల్లెపండగలో రూ.21 లక్షలతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చకచక చేయగలిగాం. మా గ్రామానికి కావాల్సిన అన్ని పనులు చేసి పెడుతున్నారు. కూటమి ధర్మం పాటిస్తూ సమన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు. ఆరు నెలల కాలంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ఏ ఊర్లో చూసినా పల్లె పండగ అవుతోంది. దశాబ్దాలుగా చేయని పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లో పట్టి పీడిస్తున్న తాగునీటి సమస్యకు ఆమె ప్రత్యేక ప్రణాళికలు వేసుకున్నారు. త్వరలో అన్నింటిని పరిష్కారం చూపుతారు. ప్రజలకు సేవ చేయడానికి వచ్చామని ఆమె చెప్పడం విన్నాం. ఇప్పుడు కనులారా చూస్తున్నాం. ఈ ఆరు నెలల కాలంలో ఆమె చేసిన అభివృద్ధిని చాల మంది జీర్ణించుకోలేకపోతున్నారు. తప్పుడు ప్రచారం చేయడం అందరికి తెలిసిందే. ఏది ఏమైనా ఆమె పరిపూర్ణమైన రాజకీయ నాయకురాలు అని ముద్ర వేయించుకుంటున్నారు.

- శంకాబత్తుల సత్తిబాబు, సర్పంచి, కొప్పెర్ల,
పూసపాటిరేగ మండలం

ఆమె ఒక సైన్యంలా నడిపిస్తున్నారు



గ్రామం ఎలా అభివృద్ధి చేసుకోవాలో చేసి చూపిస్తూ ఆమె ఒక సైన్యంలో ముందుండి మమ్మల్ని నడిపిస్తుంది. మాకు రాజకీయంగా అంతగా తెలియకపోయినా ఆమె మమ్మల్ని చేయిపట్టి నడిపిస్తున్నారు. మా గ్రామంలో ఎన్నడూ లేని విదంగా ఈ ఆరు నెలల్లో రూ. 15 లక్షలతో రోడ్డు, కాలువులు నిర్మాణం చేశాం. వెల్దూరు, కాలపరెడ్డి పేటలో రూ. 35 లక్షల వర్కులు జరుగుతున్నాయి. కాలపరెడ్డి పేటలో పాఠశాల ప్రహరీ నిర్మాణం చేస్తున్నాం. ఆమె ముఖ్యంగా గ్రామంలో తాగునీరు, రోడ్లు, కాలువలుపై దృష్టి పెట్టారు. ఒక్కొక్కటీగా చేస్తున్నారు. మరో ఆరునెలల్లో మా గ్రామంలో సమస్యలన్నీ దాదాపుగా క్లియర్ అయిపోయినట్లే. ఎమ్మెల్యే మేడంను ఎవరైనా ఎప్పుడైనా కలసి తమ సమస్యలను చెపుకోవచ్చు. అందరికి ఆమె అందుబాటులో ఉంటారు. ఆమెపై లేనిపోనివి కొంతమంది చెప్పుకు తిరుగుతున్నారు. ఆమెను మేము దగ్గరగా చూస్తున్నాం. ఇలాంటి ఎమ్మెల్యే మన నియోజకవర్గానికి ఉండడం మనం చేసుకున్న అదృష్టంగా బావిస్తున్నాం. అభివృద్ధి ఆమె లక్ష్యంగా పనిచేస్తున్నారు. నిరంతరం ఆమె భర్త లోకం ప్రసాద్, ఆమె అభివృద్ధి, ఉపాధి ఎలా అన్నదానిపైనే కసరత్తు చేస్తుంటారు.

కిలుగు సత్తిరెడ్డి, వెల్దూరు పంచాయతీ, పూసపాటిరేగ మండలం.

ఎమ్మెల్యే సహకారం ఉంది



మా గ్రామాభివృద్ధిలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి సహకారం ఉంది. గ్రామానికి కవాల్సిన సమస్యలు చెబితే విని పరిష్కారం చూపుతున్నారు. పల్లె పండగలో మా గ్రామంలో రూ. 30 లక్షలతో సిసి రోడ్లు, కాలువలు చేశాం. స్కూల్ ప్రహరీ కూడా మంజూరైంది. గత ప్రభుత్వంలో మాకు ఎటువంటి సహకారం లేదు. అందుకే పంచాయతీలో చాలా సమస్యలు ఉండిపోయాయి. ఈమె ద్వారా పరిష్కరించుకుంటాం. గత వైసిపి పాలనలో మా గ్రామం అభివృద్ధిలో చాలా నష్టపోయాం. మేము ఏ పనిచేసినా చెయ్యనివ్వలేదు. ఎన్నికలు అయిపోయిన తర్వాత కూడా రాజకీయమే చేశారు. అందుకే ప్రజలు ఇలాంటి తీర్పు ఇచ్చారు. వైసిపి బానిసత్వం నుండి ప్రజలు బయటపడ్డారు. గ్రామంలో చాలా అభివృద్ధి చేయాల్సి ఉంది. మేడం ద్వారా చేసుకుంటాం. తాగునీరు, పారిశుధ్య సమస్యలు ఎమ్మెల్యే దృష్టిలో పెట్టాం. త్వరలో పరిష్కారం అవుతాయి.

- లంకలపల్లి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు,
నడిపల్లి గ్రామం, పూసపాటిరేగ మండలం

అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు



కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే లోకం నాగమాధవి చేసి చూపిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారనే చెప్పాలి. ప్రతి పల్లెలో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం జరుగుతున్నాయి. గత వైసిపి పాలనలో ఒక్క రోడ్డు కూడా వేయలేకపోయాం. ఈ ఆరు నెలల కాలంలో ఎన్నడూ లేనంతగా పల్లెపండగలో రహదార్లు వేశారు. తాగునీరు, సాగునీరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. మా గ్రామాలకు తోటపల్లి నీరు వస్తే రైతులు సంతోషంగా ఉంటారు. చంపావతి నదీ జలాలు నుండి తాగునీరు ఇప్పించాలని కోరుతున్నాం. అయితే ఇవన్నీ ఆమె చేస్తుందన్న నమ్మకం మాకు ఉంది. పార్టీలకతీతంగా పాలన చేస్తున్నారని చెప్పాలి. చిన్న చిన్న సమస్యలు ఉన్నా కూటమిలో సర్దుకుపోవాలన్నదే నా ఉద్దేశం. ఆ సమస్యలు వల్ల గ్రామ స్థాయి నాయకులు ఇబ్బందులు పడుతున్నారు. ఆమె మేము ఇష్టపడి గెలిపించుకున్న ఎమ్మెల్యే. ఆమె ద్వారానే మా గ్రామాభివృద్ధి చేసుకుంటాం. గుండపరెడ్డి పాలెంలో ఎస్‌డబ్ల్యూఎల్ భూమిలో నివాసముంటున్న వారికి పట్టాలు ఇప్పించాలని ఆమె దృష్టిలో పెడతాం. ఆరు నెలల్లో ఆమె పాలన బేష్ అని చెప్పాలి.

కూనిశెట్టి గోవిందరావు, టిడిపి మండల కార్యనిర్వాహక కార్యదర్శి.
కనిమెట్ట, పూసపాటిరేగ మండలం.

ఎమ్మెల్యే సేవలు అమోఘం



ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నియోజకవర్గంలో ఎనలేని సేవలు అందిస్తున్నారు. నియోజకవర్గం గత ఎమ్మెల్యే కంటే ప్రస్తుత మా ఎమ్మెల్యే లోకం మాధవి పార్టీలకతీతంగా సేవలు అందిస్తున్నారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ప్రభుత్వం పథకాలు అన్ని వర్గాలకు అందిస్తున్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలు కేంద్రంలోని బిజెపి సహకారంతో తప్పనిసరిగా అమలు చేస్తారు. వాటిని ప్రజలకు చేరవేసేందుకు ఆమె నిరంతరం పనిచేస్తున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఎమ్మెల్యే లోకం మాధవి లక్ష్యంగా పనిచేస్తున్నారు.

- చనమల్ల వెంకటరమణ, జనసేన సీనియర్ నాయకులు, నెల్లిమర్ల

కూటమితోనే అభివృద్ధి సాధ్యం



టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుంది. ఈ ఆరు నెలల కాలంలో ఎన్నడూ లేనంత గా పల్లె పండగ లో రహదార్లు వేశారు. తాగు, సాగునీరుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి గ్రామంలోనూ ఎమ్మెల్యే పర్యటించి జనసేన కార్యకర్తలు, ప్రజల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.

- పైల శంకర్, జనసేన మండల
కోఆర్డినేటర్, గుణుపూరుపేట
డెంకాడ మండలం

ఆమె సేవాభావం మమ్మల్ని ఆకర్షించింది



ఆమె ప్రజలకు సేవ చేయాలన్న తపన మమ్మల్ని ఆకర్షించింది. చాలా మంది పాలకులను చూసాం. ఇలా నిరంతరం ప్రజాసేవకై తపించిన ఎమ్మెల్యే మాత్రం లోకం నాగమాధవి అనే చెప్పాలి. అందుకే ఆమెతో నడవాలని నిర్ణయించుకున్నాం. ఆమెకు పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధికి కంకనం కట్టుకున్నారు. ఆమె స్ధాయికి రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు. అయితే తమ ప్రాంతాలకు సేవ చేయాలంటే ఏదో ఒక పదవి ఉండాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే గత పాలనలకు భిన్నంగా పాలన జరుగుతోంది. తక్కువ కాలంలోనే మంచి ఎమ్మెల్యే అనిపించుకుంటున్నారు. మా గ్రామంలో పల్లె పండగలో భాగంగా మొదటి విడత రూ. 10 లక్షలు సిసి రోడ్లు నిర్మాణం జరిగాయి. రెండో విడత రూ. 15 లక్షలతో పనులు చేస్తున్నాం. ఎన్నడూ లేనివిధంగా మా గ్రామంలో నాలుగు పాఠశాలలకు రూ.40 లక్షలతో ప్రహరీలు మంజూరయ్యాయి. మా గ్రామానికి పెద పసుపాం నుండి బిటి రోడ్డు అవసరం. సేరీపేట నుండి హైస్కూల్ మీదుగా కొవ్వాడకు, పూసపాటిరేగ పశువులు ఆసుపత్రి మీదుగా మా ఊరు జగనన్న కాలనీ మీదుగా తాళ్ళపేట మీదుగా గుంపాం రోడ్డుకు బిటి రోడ్డు చిరకాల వాంఛ. ఇది ఈ ఎమ్మెల్యే ద్వారానే సాధ్యమని గ్రహించాం. అందుకే ఆమెతో నడవడానికి సిద్దపడ్డాం. గ్రామాభివృద్దే మాలక్ష్యం, ఆమె పాలన బేష్.

పిన్నింటి కుమార్ ,
సర్పంచి వెంపడాం, పూసపాటిరేగ మండలం

ఎమ్మెల్యే సహకారంతోనే అభివృద్ధి



ఎమ్మెల్యే లోకం నాగమాధవి సహకారంతోనే ఏ గ్రామమైన అభివృద్ధి చెందుతుంది. మా గ్రామం అభివృద్ధికి ఆమె సహకారం ఉంది. ఆమె వచ్చిన తరువాత గ్రామంలో సిసి రోడ్లు, కాలువల పనులు జరుగుతున్నాయి. గత వైసిపి హయాంలో మా గ్రామం అభివృద్ధికి అడ్డుపడ్డారు. పంచాయతీ నిధులు నుండైనా పని చేయనివ్వని పరిస్థితి నెలకొంది. ఈ ఆరు నెలల్లోనే పంచాయతీల్లో పల్లె పండగ ద్వారా అభివృద్ధి జరుగుతోంది. ఈ ఎమ్మెల్యే వచ్చిన తరువాత లంచాలు తగ్గాయని చెప్పాలి. ఆమెకు పాలనపై అవగాహన ఉంది. తాగునీరు, సాగునీరు, పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. త్వరలోనే అవన్నీ జరుగుతాయన్న నమ్మకం మాకుంది. మా కూటమి ఎమ్మెల్యేను అందరం కలసి గెలిపించుకున్నాం. ఆమె ద్వారా మా గ్రామం అభివృద్ధి చేసుకుంటాం. పేదలు, రైతులు, యువత కోసం పనిచేసే ఇలాంటి ఎమ్మెల్యేలు ఉండాలి. ఆరు నెలల్లో ఆమె పాలన బాగుంది. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను.

- కంది అప్పలనాయుడు,
టిడిపి గ్రామ అధ్యక్షులు, రెల్లివలస, పూసపాటిరేగ మండలం

పార్టీలకతీతంగా పాలన



గ్రామాభివృద్ధికి పార్టీల కతీతంగా పాలన అందిస్తున్న ఏకైక ఎమ్మెల్యే లోకం నాగమాధవని చెప్పక తప్పదు. ఎందుకంటే ఈ ఆరు నెలల్లో అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నేను 30 సంవత్సరాలు నుండి పాలకులను చూసాను. ఆ ఊరులో ఏ పార్టీ, ఏ కులం, ఏ మతం అని చూసి పనిచేసేవారు. ఈ ఎమ్మెల్యే కులాలు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అభివృద్ధే ద్యేయంగా పనిచేసుకుపోతున్నారు. ఆ ఊరులో సమస్య ఉంటే వెంటనే చేయాల్సిందేనన్నది ఆమె తత్వం. ఎన్నికలు వరకే రాజకీయాలు చేయాలి. ఎన్నికలు తర్వాత అందరం కలసి గ్రామాభివృద్ధి చేసుకోవాలంటారు ఆమె. ఆమె ప్రజలతో మాట్లాడడం చాలా దగ్గరగా నేను చూసాను. అంత ఓపిగ్గా సమస్య విని స్పందించడం నాకు ఆశ్చర్యం వేసింది. సొంత పని కావాలనే వస్తే ఆమె అంతగా స్పందించరు. కానీ గ్రామానికి కావాలని అడిగితే వెంటనే స్పందిస్తారు. కార్పోరేట్ ఎమ్మెల్యే పేదల సమస్యలు ఆమెకు ఏమి తెలుస్తాయని చాలా మంది అనేవారు. కానీ గ్రామాల్లో, మారుమూల పల్లెల్లో ఆమెలా ప్రజలతో మమేకమవడం రాజకీయ నాయకులకు కష్టమైన పనే. అంతగా ఆమె మమేకమయ్యారు గనుకనే నియోజకవర్గంలో ఓ చరిత్రను సృష్టించారు. అన్ని గ్రామాల్లో పల్లె పండగలు పేరుతో బిటి రోడ్ల, సిసి రోడ్లు, కాలువలు నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎప్పటి నుండో మరుగును పడ్డ రోడ్లుకు మోక్షం కలిగింది. ఇంత పెద్ద ఎత్తున రోడ్లు వేయడం ఇదే మొదటి సారి. ఆమె, ఆమెతో పాటు ఆమె భర్త ప్రసాద్ ఈ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా నిలబెట్టాలన్న తపనతో ఉన్నారు. ఇద్దరిదీ కష్టపడే తత్వం. పాడి పరిశ్రమ, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలన్నదే వారి ఆలోచన. ప్రతి ఇంటికి ఆదాయం ఉండాలంటారు. ఏ ఊరు గురించి చెప్పినా వారికి అక్కడ సమస్య తెలుసు. ఎందుకంటే అంత దృష్టి గ్రామాలపై పెడతారు. ఆమె దగ్గర ఎవరికైనా ఒకటే న్యాయం, చట్టం. ఈ ఐదేళ్లలో నియోజకవర్గం రూపురేఖలు మార్చేస్తారు. ప్రజలు ప్రస్తుతం ఆమె పాలనలో సంతోషంగా ఉన్నారు.

- పులపా మల్లేశ్వర్రావు,
మాజీ వైస్ ఎంపిపి, కందివలస, పూసపాటిరేగ మండలం

ఎమ్మెల్యేతో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి



ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆధ్వర్యాన జనసేన పార్టీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మండలంలో పలు రోడ్డు పనులు చేపట్టారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయం. ప్రధానంగా తాగు, సాగునీరు, రహదారులపై దృష్టి పెట్టారు. నియోజకవర్గంలో కీలకమైన భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు కూడా ఎమ్మెల్యే కృషితో శరవేగంగా జరుగుతున్నాయి. 2026 నాటికి పూర్తవుతుందనే ఆశాభావంతో ఉన్నాం. ఎయిర్‌పోర్టు పూర్తయితే ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. మరోవైపు తీర ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి ఎనలేని కృషి జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. కూటమిలో ఉన్న అన్ని పార్టీల నాయకులు సహాయ సహకారాలు అందిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుంది. ఎమ్మెల్యే మాధవి కష్టపడే మనస్తత్వం. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలు తెలుసుకుంటున్నారు. నియోజకవర్గంలో ప్రధానమైన రామతీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంతం సస్య శ్యామలం అవుతుందని ఇప్పటికే ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎందృష్టికి తీసుకెళ్లారు. ఇది పూర్తయితే వందల ఎకరాలకు సాగునీరందే అవకాశం ఉంటుంది.

- కంది సూర్యనారాయణ,
జెడ్‌పిటిసి మాజీ సభ్యులు, అక్కివరం, డెంకాడ మండలం

ఇలాంటి పాలకులతోనే యువతకు ఉపాధి



నా స్నేహితుడు నేను 15 రోజులు క్రితం నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని కలిశాం. మాకు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ పెట్టుకోవాలని ఆలోచన ఉంది. ఆ విషయం వారికి చెప్పాం. వెంటనే ఆమె భర్త లోకం ప్రసాద్‌తో కలిసి మమ్మల్ని ఒక గదిలోకి తీసుకెళ్లి సుమారు 4 గంటలు చర్చించారు. ఉదయం 11 గంటలకు వెళ్తే మధ్యాహ్నం 3గంటలు వరకూ మాట్లాడారు. మేము సాదరణ యువకులం. మాతో ఇంతసేపు మాట్లాడం మాకు చాలా ఆశ్చర్యం వేసింది. మేము పెట్టాలనుకున్న ఇండస్ట్రీ గురించి దాని బెనిపిట్స్, లాస్ గురించి దాని నుండి వచ్చే ఇతర సమస్యలు గురించి వాటిని అధిక మించడం గురించి చాలా సేపు మాట్లాడడం. మాకు చాలా సంతోషం అనిపించింది. ఇద్దరు యువకులు కోసం అంత సమయం వెచ్చించడం నిజంగా మమ్మల్ని ఆలోచనలోకి నెట్టింది. అంతగా యువతకు ఉపాధి కల్పించాలని ఆలోచన చేస్తున్నారు. వీరి ద్వారానే యువత ఈ ప్రాంతంలో ఉపయోగంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమ కాళ్లపై నిలబడాలంటారు. ఎక్కడో పనిచేసుకునే దానికన్నా మీరు ఇంకొక పది మందికి ఉపాది చూపించేలా ఆలోచన చేయాలంటారు. మీకు కావాల్సిన బ్యాంక్ లోన్స్ తదితర సపోర్ట్‌గా తాము ఉంటామని హామీ ఇచ్చారు. నిజంగా చాలా సంతోషం అనిపించింది. వారి దగ్గర చాలా మంది లిస్ట్ ఉంది. వారందరూ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ పెట్టుకోవడానికి నమోదు చేసుకున్న పేర్లు. వీరందరి గురించి వారు చాలా కసరత్తు చేస్తున్నారు. ఇది కదా పాలకులు అంటే. యువతను ఆర్ధికంగా బలోపేతం చేయడమే కదా. ఇలాంటి పాలకులు మాకు అవసరం.

- జమ్ముశ్రీను, కొవ్వాడ అగ్రహారం,
పూసపాటిరేగ మండలం

ఓవైపు విశాలమైన తీర ప్రాంతం... మరోవైపు ప్రకృతిని పరవశింపజేసే పచ్చని కొండలు... ఇంకోవైపు జాతీయ రహదారి... బహుళ ఉత్పత్తులకు నెలవైన పరిశ్రమలు...వీటి నడుమ ఆధ్యాత్మికతను పెంపొందించే పురాతన దేవాలయాలు... పర్యాటకులను ఆకర్షించే ప్రాంతాలు పూసపాటిరేగ సొంతం. ఇలా అనేక వనరులు ఉన్న ఈ మండలం వాటిని వినియోగించుకుంటే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.



చింతపల్లి సముద్ర తీరం

వనరులు పుష్కలం..

అందిపుచ్చుకుంటే అందలం

ప్రజాశక్తి-పూసపాటిరేగ

ఒకప్పుడు ఈ ప్రాంతమంతా విజయనగర గజపతుల పాలనలో ఉండేది. కాలక్రమేణా వచ్చిన మార్పుల్లో విశాఖపట్నం జిల్లాలోకి వెళ్లింది. విజయనగరం జిల్లా ఏర్పడిన తర్వాత ఇందులో అంతర్లీనమైంది. 1985 మేలో మండల వ్యవస్థ రాకతో పూసపాటిరేగ మండల కేంద్రంగా ఆవిర్భవించింది. మండలంలో ప్రస్తుతం 27 పంచాయతీలు, 36 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఒక ఎంపిపి, జెడ్‌పిటిసి స్థానాలతోపాటు, 20 ఎంపిటిసి స్థానాలు, 27 పంచాయతీలు ఉన్నాయి. 14 కిలో మీటర్ల సువిశాలమైన సముద్ర తీరం ఉంది. తీరం వెంబడి 14 మత్స్యకార గ్రామాలుఉన్నాయి. ఎటు చూసినా ప్రకృతి అందాలతో పరవశింప జేసే ఈ మండలం పలు సమస్యలతో సతమతమవుతూ అభివృద్ధిలో వెనుకబడే ఉంది. ప్రజలు కాలుష్య కోరల్లో చిక్కుకొని సమస్యలతో అనునిత్యం పోరాడుతూనే జీవనం కొనసాగిస్తున్నారు.

కలగానే మిగిలిన ఇఎస్‌ఐ ఆసుపత్రి

మండలంలోని వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న సంఘటిత, ఆసంఘటిత రంగ కార్మికులు సుమారుగా పది వేల మంది ఉన్నారు. మండలంలో ఇఎస్‌ఐ ఆసుపత్రి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్న చిన్న రోగాలకు కూడా వేలాది రూపాయలు ప్రవేటు డాక్టర్లకు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇఎస్‌ఐ ఆసుపత్రి మండలంలో పెట్టాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎన్నిసార్లు వినతులిచ్చినా ఫలితం లేకపోతోంది.

కలుషితమైన భూగర్భజలాలు

ఏ గ్రామంలో చూసినా భూగర్భ జలాలు కలుషితమై పోయాయి. అల్లాడపాలెం, కందివలస, కనిమెట్ట, కనిమెల్ల, జి.చోడవరం, చోడమ్మ అగ్రహారం, కొవ్వాడ తదితర గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితమయ్యాయని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పరిశీలనలో తేలింది. మిగతా గ్రామాల్లో బోర్లు, నేల బావిల్లో నీటిని తాగితే ఫ్లోరైడ్ కంటెంట్ వల్ల కీళ్ల నొప్పులతో, నడుం నొప్పులతో ప్రజలు సతమతమవు తున్నారు. మండలంలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఉండడంవల్ల మండలానికి రూ.10కోట్లుతో పైలెట్ ప్రాజెక్టు నిర్మించారు. చంపావతి నది నుంచి నేరుగా తాగునీరు గ్రామాలకు సరఫరా చేయడానికి ఓవర్ హెడ్ ట్యాంకులను కూడా నిర్మించారు. నది నుంచి నీరు సరఫరా అవుతున్న పైపులు సరిగ్గా లేకపోవడంతో గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులకు అరకొరగా నీరు సరఫరా అవుతుంది. ఆ నీరు గ్రామస్తులకు చాలక స్థానిక బోర్లులో నీటిని ట్యాంకులకు పంచాయతీ సిబ్బంది ఎక్కిస్తున్నారు. దీంతో మళ్లీ ఫ్లోరైడ్ నీటినే తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై ఇప్పటికే ఎమ్మెల్యే నాగమాధవి ప్రత్యేక దృష్టి పెట్టారు. నీటి కాలుష్యానికి గల కారణాలను గుర్తించి చర్యలు తీసుకునేందుకు సమాయత్తమవుతున్నారు.

జెట్టీ ఏర్పాటుచేస్తే..

మండలంలో సుమారుగా 10 వేల మంది మత్స్యకారులు ఉన్నారు. వీరిలో 4 వేల మంది మత్స్యకారులు వేటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తీరంలో జట్టీలు లేక వీరంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జట్టీ లేకపోవడంతో నిత్యం వేటకు వెళ్లే ముందు పడవలను సముద్రంలోకి తీసుకెల్లేందుకు తీవ్రంగా కష్టపడాల్సి వస్తుంది. జట్టీ లేకపోవడం తో కొంతమంది పడవలను సముద్రంలోనే లంగరు వేసి వదిలేస్తున్నారు. తుపాన్ల సమయంలో ఈ బోట్లు కొట్టుకు పోతున్నాయి. జట్టీ ఉంటే బోట్లును తీరం ఒడ్డుకు తెచ్చి జట్టీకు కట్టుకునే అవకాశం ఉంటుంది.

బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు

మండల కేంద్రంలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. హైదరాబాద్, విశాఖ, విజయవాడ, విజయనగరం, శ్రీకాకుళం, ఒడిశాకు వెళ్లడానికి ఇదే రహదారి. దీంతో అనునిత్యం వేలాది మంది ప్రయాణీకులు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బస్సుల కోసం వేచి చూస్తారు. ప్రయాణీకులు వేచి ఉండడానికి నిలువ నీడ లేదు. దీంతో ఇబ్బందులు పడుతుంటారు.

ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి

నాతవలస జంక్షన్ నుంచి అల్లాడపాలెం జంక్షన్ వరకూ సుమారుగా 10కిలోమీటర్ల జాతీయ రహదారి ఉంది. ఈ రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. దీంతో అను నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. క్షతగాత్రులకు సకాలంలో వైద్యమందక తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటారు. జాతీయ రహదారిని ఆనుకొని ట్రామాకేర్ సెంటర్ పెడతామని అధికార్లు పలుమార్లు చెప్పినా ఫలితం లేకపోయింది.

రామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తిచేయాలి

మండలంలోని భూములు వర్షాధారంపైనే ఆధారపడి పంటలు పండుతాయి. దీంతో మండలంలోని కుమిలిలో 2007లో రామతీర్థ సాగర్ నిర్మాణం చేపట్టారు. ఆ ప్రాజెక్టు నిర్మాణమైతే మండలంలో సుమారుగా వెయ్యి హెక్టార్లకు సాగునీటి సౌకర్యం కలుగుతుంది. కానీ ఏళ్లు గడుస్తున్నా కుమిలిలో చేపట్టిన బండ నిర్మాణమే ఇప్పటి వరకూ పూర్తి కాలేదు. దీంతో రైతులకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పట్లో పూర్తవుతుందన్న నమ్మకం కూడా రైతన్నలకు లేదు. ప్రాజెక్ట్ పూర్తి చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుంది.

పట్టాల కోసం ఎదురు చూపు

మండలంలోని కొల్లాయివలస, చినబత్తివలస, పెదబత్తివలసలో గిరిజనులు, దళితులు ప్రభుత్వ భూములను ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్నారు. సాగు చేస్తున్న భూములు పట్టాల కోసం ఎదురు చూస్తున్నారు. ఏడో విడత భూపంపిణీలో పట్టాలిస్తారని ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం మండలం ఉడా పరిధిలో ఉండడం వల్ల భూ పంపిణీకి బ్రేకులు పడ్డాయి. ఇకపై మండలంలో భూ పంపిణీ ఉండదన్నది అధికార్లు చెబుతున్నారు.

ఫైర్ స్టేషన్‌పై చిగురించిన ఆశలు

మండలంలోని సుమారుగా 60 గ్రామాలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో నేటికీ వందలాది తాటాకు ఇళ్లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏటా పదుల సంఖ్యలో ఇళ్లు అగ్ని ప్రమాదానికి గురవుతున్నాయి. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో విజయనగరం, రణస్థలం నుంచి అగ్ని మాపక దళం వచ్చే వరకూ వేచి చూడడంతో ఇళ్లు కాలిబూడిదవుతున్నాయి. దీంతో బాధితులకు తీవ్రనష్టం వాటిల్లుతుంది. మత్స్యకార గ్రామాల్లో ఈ ప్రమాదాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయి. పాలకులు ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నా నెరవేరలేదు. తాజాగా ఎమ్మెల్యే నాగమాధవి వీటి ఏర్పాటుకు కృషి చేశారు. నియోజకవర్గంలో రెండు అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేయించారు. వాటిలో ఒకటి భోగాపురం, మరొకటి పూసపాటిరేగలో ఏర్పాటు కానున్నాయి.

వెంటాడుతున్న కాలుష్యం

పరిశ్రమల నుంచి వెదజల్లుతున్న కాలుష్యంతో మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురువుతున్నారు. మండలంలోని మైలాన్, సిపి ఆక్వా, ఎస్ఎంఎస్, హెచ్‌బిఎల్, వేధా బయోఫ్యూయల్, విజయనగర్ బయోటెక్ పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో కొన్ని పరిశ్రమల ద్వారా వస్తున్న కాలుష్యం వల్ల పలు గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. చెరువులు , పంట పొలాలు నాశనమవుతున్నాయి. కందివలస, కనిమెళ్ల, కామవరం, అల్లాడపాలెం, చోడమ్మ అగ్రహారం, జి.చోడవరం గ్రామాల్లో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కాలుష్య నియంత్రణ అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు మొత్తుకున్నా ప్రయోజనం లేదు. దీంతో కాలుష్యం బాధపడలేక కొంత మంది ఉన్న ఊరును వదిలివెళ్లిపోతున్నారు.

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చిత్రమాలిక



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



భోగాపురం ఎయిర్‌పోర్టు సనులపై సిఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి, చిత్రంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్, శ్రీనివాస్



కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి ఎయిర్‌పోర్టు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి



అశోకగజపతిరాజును మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవి





మంత్రులు లోకేష్, అనిత, సంధ్యారాణితో ఎమ్మెల్యేలు మాధవి



మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో ఎమ్మెల్యే మాధవి



వర్షాలతో దెబ్బతిన్న వరిచేనును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే



ప్రాజెక్టు గురించి విద్యార్థులను ఆరాతీస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి



జనసేన జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే




ప్రజా సమస్యలపై నెల్లిమర్లలో జనసేన చేపట్టిన ర్యాలీలో ఎమ్మెల్యే నాగమాధవి



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న విద్యార్థిని



పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్‌పి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి



ఎమ్మెల్యే మాధవి, ప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న నాయకులు



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

భోగాపురం విమానాశ్రయంతో

మారనున్న ఉత్తరాంధ్ర ముఖచిత్రం

- శరవేగంగా అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు
- మరో ఏడాదిన్నరలోపే ప్రారంభోత్సవానికి ప్రయత్నాలు
- మిగిలిన 500 ఎకరాల్లో విమానాశ్రయ అనుబంధ సంస్థలు
- ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం
- ప్రభుత్వాన్ని కోరిన జిఎంఆర్ సంస్థ



చివరి దశ నిర్మాణంలో ఉన్న ఎటిసి టవర్

ప్రజాశక్తి-భోగాపురం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంతో ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారనుంది. ఉత్తరాంధ్రకు మణిహారంగా భోగాపురం ఎయిర్‌పోర్టు నిలుస్తుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతాయని ఆలోచిస్తోంది. అందుకే కూటమి ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాదిన్నర కాలంలోపు పూర్తి చేయాలనే ధ్యేయంతో ప్రత్యేకంగా చొరవ తీసుకుంటోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఆ శాఖ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రత్యేకదృష్టి సారిస్తున్నారు. అంతేకాక నిర్మాణ సంస్థతో రివ్యూలు కూడా చేస్తుండడం విశేషం. గత రెండు ప్రభుత్వాలు కూడా విమానాశ్రయంపై ప్రత్యేక దృష్టి పెట్టడం గమనార్హం.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో 2016 నుంచి భూసేకరణ ప్రారంభించారు. తొలుత 5 వేల ఎకరాలు సేకరించాలని సిఎం చంద్రబాబు అప్పట్లో ఆదేశించారు. ఇక్కడ నాయకులు ఆయనను కలిసి రైతులు విలువైన భూములను కోల్పోతారని చెప్పడంతో 2700 ఎకరాలకు కుదించారు. దీంతో ఈ భూమిని సేకరించి కొంత పరిహారం వేశారు. చంద్రబాబు నాయుడు అప్పట్లో ముఖ్యమంత్రి హోదాలో విమానాశ్రయానికి దిబ్బలపాలెం వద్ద శంకుస్థాపన కూడా ఎన్నికల ముందు చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం విమానాశ్రయం కచ్చితంగా పూర్తి చేయాలని భావించింది. మిగిలిన భూమిని సేకరించి నిర్మాణ సంస్థ జిఎంఆర్‌కు అప్పజెప్పింది. 2700 ఎకరాల్లో 500 ఎకరాలను ప్రభుత్వం ఉంచుకొని, మిగతా 2200 ఎకరాల్లో నిర్మించ డానికి నిర్ణ యించింది. ముఖ్య మంత్రి హోదాలో జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ శంకుస్థాపన చేశారు. అనంతరం జిఎంఆర్ సంస్థ నిర్మాణ పనులను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్‌అండ్ టికి అప్పజెప్పింది. దీంతో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి.



కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో కలసి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి

2026 జూన్‌కు సిద్ధం !

భోగాపురం విమానాశ్రయాన్ని మరో ఏడాదిలోగా అనగా 2026 జూన్‌కి పూర్తిచేసి, ఇక్కడి నుంచి మొదటి విమానం ఎగిరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా పనులు కూడా ఊపందుకున్నాయి. ముఖ్యంగా 3.8 కిలోమీటర్లు పొడవుతో రెండు రన్‌వేలు కూడా చివరి దశలో ఉన్నా యి. మరోపక్క టెర్మినల్ భవన నిర్మాణ పనులు కూడా 50 శాతం దాటినట్లు తెలుస్తోంది. ఎటిసి టవర్ నిర్మాణం కూడా చివరి దశలో ఉంది. జాతీయ రహదారి నుంచి విమానాశ్రయానికి వెళ్లేందుకు అప్రోచ్ రోడ్డు పనులు కూడా ప్రారంభమయ్యాయి. కోర్టులో ఉన్న కొన్ని భూముల వివాదాలు కూడా పరిష్కరిస్తున్నారు. విమానాశ్రయం పూర్తయితే ఇటు ఒడిశా, అటు చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల నుంచి ప్రయాణికుల తాకిడితో రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

ఆ 500 ఎకరాలు కేటాయిస్తే..

విమానాశ్రయ నిర్మాణానికి ప్రభుత్వం సుమారు 2700 ఎకరాలను సేకరించింది. కాని గత వైసిపి ప్రభుత్వం మాత్రం కేవలం 2200 ఎకరాలు మాత్రమే విమానాశ్రయ నిర్మాణం కోసం కేటాయించింది. మిగతా భూమిని తనవద్ద అట్టిపెట్టుకుంది. ఈ 500 ఎకరాలు తమకు కేటాయిస్తే ఇందులో అభివృద్ధి పనులు చేస్తామని జిఎంఆర్ సంస్థ ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో ఏవియేషన్ హబ్‌తో పాటు టౌన్‌షిప్ నిర్మిస్తామని చెబుతోంది. దీంతో అనేక ఉద్యోగావకాశాలు కలుగుతాయంటూ ప్రభుత్వానికి నివేదించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మంత్రులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీ భూములను పరిశీలించాక, ఇచ్చిన నివేదిక ఆధారంగా జిఎంఆర్ సంస్థకు కేటాయించాలని నిర్ణయించింది. కానీ, మంత్రుల కమిటీ ఇప్పటి వరకు ఈ భూములను పరిశీలించలేదు.

పడిలేచిన కెరటం ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి - పూసపాటిరేగ/భోగాపురం

ఆమె ఒక్కరోజులో ఎమ్మెల్యే అయిపోలేదు. ఆమె విజయం వెనుక ఎన్నో ఏళ్ల కృషి ఉంది. రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని నిలబడ్డారు. ఇతర రాజకీయ పార్టీలతో పోరాడి నిలదొక్కుకున్నారు. ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలను తెలుసు కున్నారు. మీకు నేను ఉన్నానంటూ భరోసా కల్పించారు. తనకు సాధ్యమైనంత ఆర్థిక సాయం అందిస్తూ వచ్చారు. నియోజకవర్గంలో సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రణాళిక రూపొందించి తమ అధినాయకత్వం ముందు పెట్టారు. వాటి అమలుకు నడుం బిగించారు. అలా ప్రజల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్నారు. ఈనేపథ్యంలోనే పడిలేచిన కెరటాంలా ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆమే... నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి. ఆమె ఎంత శ్రీమంతురాలో అందరికీ తెలుసు. ఆమె కావాలనుకుంటే నేటి రాజకీయాల్లో ఏ పదవినైనా వరిస్తుంది. కానీ పోరాటం చేసి... ప్రజల్లో తిరిగి... ప్రత్యక్షంగా తనంటే ఏంటో నిరూపించి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎన్నడూ ఎరుగని మెజార్టీతో విజయం నమోదు చేశారు. దశాబ్దాల చరిత్రను తిరగ రాసి అందరినీ అశ్చర్య పరిచారు.

ఓటమి చెందినా.. ఓరిమితో పోరాటం చేస్తే విజయం తథ్యమేనని ఆమె నిరూపించారు. గుండె నిండా ధైర్యంతో 2019లో వీర మహిళగా అడుగులు వేశారు. ఓడితేనేం నా మార్గం సేవే కదా అంటూ మళ్లీ ప్రయాణం ప్రారంభ మైంది. నియోజకవర్గ పరిస్థితులను ఆకళింపు చేసుకొని, అందరితో సఖ్యంగా, వ్యూహాత్మకంగా ముందడుగు వేసి 2024లో విజయాన్ని కైవశం చేసుకొని చరిత్ర సృష్టించారు. ఈ ప్రాంతంలో మొదటి మహిళా ఎమ్మెల్యేగా, అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యేగా చరిత్రలో తనకో కొన్ని పేజీలు లిఖించుకున్నారు. ఎమ్మెల్యే నాగ మాధవి మిరాకిల్ సంస్థ అధినేతగా అందరికీ సుపరి చితులు. సంస్థాగతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లోకం మాధవి భర్త లోకం ప్రసాద్ ప్రోత్సాహంతో 2019న జనసేన తరుపున ఎన్నికల బరిలోకి దిగారు. అప్పటి ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి, కేవలం 7,633 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆ ఓటమితో లోకం మాధవి రాజకీయ ప్రయాణానికి ఫుల్‌స్టాప్ పెట్టినట్లేనని భావించిన వారి ఆలోచనలకు అడ్డుకట్ట వేస్తూ ఆమె పడి లేచిన కెరటంలా ముందుకు సాగుతూ వచ్చారు. నియోజకవర్గంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులను తట్టుకుని ఎన్నికలకు సమాయత్త మయ్యారు. టిడిపి నాయకులందరి సహకారాన్ని అందుకున్నారు. విజయాన్ని కైవశం చేసుకున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై 8 నెలల్లోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.


జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, నిగర్వి, పేదల పెన్నిధి,
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే
ప్రజా నాయకురాలు
నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే
శ్రీమతి లోకం నాగ మాధవి గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
HAPPY!!! birthday
పల్లంట్ల జగదీష్
జనసేన పార్టీ నాయకులు, భోగాపురం


జన్మదిన శుభాకాంక్షలు
ప్రజాసేవాతత్పరులు, ప్రజల సేవకై అంకితమై
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ
నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో
నడిపిస్తున్న మా ప్రియతమ ఎమ్మెల్యే
శ్రీమతి లోకం నాగ మాధవి గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
Happy Birthday
శ్రీమతి లోకం నాగ మాధవి గారు
ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గం
శ్రీమతి & శ్రీ పతివాడ శ్రీను, వరలక్ష్మి
సర్పంచ్, చల్లవానితోట
పూసపాటిరేగ మండలం